ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 258 పేజీలు: 10+4 వెల: 8.00

నేటి నుంచి మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన 2లో

ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా? 5లో


# పోలీసులకు బాదుడు అలవాటా?



### ఘాటుగా విమర్శించిన హైకోర్టు
### ఓ పిటిషనర్ ఇప్పటికి నడవలేక పోతున్నాడని వ్యాఖ్య
### పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని సలహా

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరులను అక్రమంగా నిర్బంధించి చితకబాదటం పోలీసులకు అలవాటుగా మారిందని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. న్యాయస్థానం లా న్యూస్ బులిటిన్ నేడు తెలిపిన సమాచారాన్ని అనుసరించి 2018లో పోలీసులు కొడితే పిటీషనర్ ఇప్పటికీ నడవలేని స్థితిలో ఉన్నారని న్యాయస్థానం వెల్లడించింది. కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన జయపాల్ యాదవ్‌ను కర్నూలు సిసీఎస్ పోలీసులు చితకబాదారని న్యాయస్థానం పేర్కొంది. ఎటువంటి కేసు అయినప్పటికి పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టులో పనిచేసే ఓ డ్రైవర్‌పై మంగళగిరి సిఐ తాజాగా దాడి చేశారని,గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా తాము జోక్యం చేసుకుంటే ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశారని గుర్తు చేసింది. కేసు నమోదుకు జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడాల్సి వచ్చిందని పేర్కొంది. డీజీపీతో మాట్లాడాక ఈ కేసులో దర్యాప్తు అధికారిని నియమించి,దాడికి పాల్పడిన సిఐని వీఆర్‌కు పంపారని తెలిపింది. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ యాదవ్ 2016లో పోలీసులకు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి యేళ్లు గడుస్తున్నా సకాలంలో తుది నివేదిక దాఖలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. తన ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించాక కర్నూలుజిల్లా ఎస్పీ, సీసీఎస్ సిఐ దిగువ కోర్టులో ఈ ఏడాది అక్టోబర్ 14న తుది నివేదిక దాఖలు చేశారని ఆక్షేపించింది. ఆ నివేదికప్రతిని జయపాల్ యాదవ్‌కు >>2

# ఉద్యోగులకు వచ్చే నెల డిఏ



### శుభవార్త తెలిపిన సిఎం చంద్రబాబు
### ఉద్యోగనేతలతో చర్చల్లో ఒక డిఎ ఇచ్చేందుకు అంగీకారం
### ప్రతి నెల రూ.160 కోట్ల అదనపు భారం
### ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి: సిఎం

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇన్‌స్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తాం అని స్పష్టం చేశారు.

**గత పాలనలో ఉద్యోగులూ బాధితులే**

"గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్థం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాంరూ. రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371 కోట్ల పాత స్కీమ్‌లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తు న్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే**

"గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే >>2

# పేదరికాన్ని పూర్తిగా పారద్రోలుతాం

### జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికి లాభమే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలపాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రాన్ని జీరో పావర్టీగా తీర్చిదిద్దటాన్ని తాము అత్యంత ప్రాధాన్యతాంశంగా భావిస్తున్నామన్నారు.రాష్ట్రానికి అత్యంత పటిష్టమైన ఆర్థిక ఆదాయ వనరుగా వ్యవసాయం,,మత్స్యరంగాలను తీర్చిదిద్దుతామన్నారు.పారిశ్రామిక,సాంకేతిక,,కృతిమ మేధో రంగాల్లో అత్యున్నత స్దితి ఉంచుతామన్నారు.ఉపాధి,ఉద్యోగ కల్పన అవకాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రధాని రాష్ట్ర పర్యటన విజయవంతం కావడం,అమరావతిలో సీఆర్డీఏ భవనం కార్యకలపాల ప్రారంభ.విశాఖలో గూగుల్ ఒప్పందం తదితరంశాలపై శనివారం సీఎం చంద్రబాబు అధికారులతో,మంత్రులు, టీడీపీ నేతలతో సమీక్షించారు.పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడమని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పని చేస్తోందని వెల్లడించారు. 16 నెలల్లో రూ.1 లక్ష కోట్లకు మించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఒకే దేశం – ఒకే పన్ను – ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయన్నారు. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.



# పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, అక్టోబరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నా యని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. కిందటేడాది >>2

# 359 'రూర్బన్' పంచాయతీలు



### పంచాయతీ కార్యదర్శుల్లో ఇక నాలుగంచెల వ్యవస్థ
### కార్యదర్శుల పోస్టులు పిడిఒగా మార్పు
### ఉద్యోగుల సర్వీసుల్లోనూ భారీ మార్పులు
### డిప్యూటీ సిఎం పవన్ ప్రతిపాదనలు అమలుకు సిద్ధం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏపీ ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. పంచాయతీ కార్యదర్శుల్లో ప్రస్తుతం ఉన్న ఆరంచెల వ్యవస్థను నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేయనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.గ్రామాలను అభివృద్ధి చేసే సందర్భంగా వాటి పరిధి విస్తరణ, పలు సదుపాయాలకు కల్పన తదితరంశాలపై ప్రణాళిక బద్ద వ్యవహరిస్తామని వెల్లడించారు. ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల్లో నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేసే అంశాన్ని విశ్లేషణాత్మక వివరించారు.ఆయన ప్రతిపాదన సీఎం ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సమగ్ర సమాచారాన్ని కూడా ఇప్పటికే ప్రభుత్వానికి చేరినట్లు సమాచారం, వచ్చే వారంలో దీనికి సంబంధించిన తుది ఉత్తర్వులు వెలువడనున్నాయని సమాచారం. నూతన వ్యవస్థలో గ్రామీణ స్థాయిలో అర్బన్ స్థాయి కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా పరిగణిస్తారు. వీటిని రూర్బన్ (రూరల్, అర్బన్ – ఆర్ అర్బన్) పంచాయతీలుగా నిర్దేశించారు. ఈ పంచాయతీల కార్యదర్శిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (ఆర్‌యుడిఒ) పిలుస్తారు. ప్రస్తుతం ఎ గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులను ఆర్‌యుడిఒగా నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలంటే పది వేల జనాభాపైన ఉండి మండల పరిధిలో అత్యధిక ఆదాయం కలిగి ఉండాలి. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 359 పంచాయతీలను ఇప్పటికే గుర్తించారు. ఈ పంచాయతీల కార్యదర్శులు గెజిటెడ్ హోదా కలిగి ఉంటారు. డిప్యూటీ ఎంపిడిఒలను కూడాఈ పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో నాలుగు స్థాయిలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు.వీరితోపాటు ఆరేళ్ల క్రితం సచివాలయాల్లో ఎంపిక అయిన పం చాయతీ కార్యదర్శులను ఐదు, ఆరు కేటగిరిలో ఉంచారు. ఆరో కేటగిరి కార్యదర్శి చాలా సచి వాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌గా కంప్యూటర్‌కు సంబంధించిన అంశాల్లో వినియోగిస్తున్నారు. మొత్తం ఆరెంచల వ్యవస్థను నాలుగు అంచెలుగా మారుస్తున్నారు.

**రద్దు కానున్న క్లస్టర్ విధానం:** ఈ మార్పులతో ఇప్పటి వరకు ఉన్న గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు కానుంది. ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ పంచాయతీల విధానాన్ని రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ఏర్పాటు >>2



# పండుగలా ధాన్యం సేకరణ

### మంత్రి నాదెండ్ల

**విజయవాడ, అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత >>2

### ఆగ్నేయ బంగాళాఖాతంలో
# అల్పపీడనం

### మళ్లీ భారీ వర్ష సూచన

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో వచ్చే మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం.. ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండముగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారఆదివారం శ్రీకాకుళం, విజయనగరం,కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతాజిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం >>2



### బ్రహ్మోస్ కదిలితే
# పాక్ మసి

### దాయాది ప్రతి అంగుళం మన క్షిపణి రేంజ్‌లోనే
### రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో, అక్టోబరు 18:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ మిస్సైల్ పరిధిలోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ >>2

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

### కట్టుబాట్లు తప్పి కుమారునికి పెళ్లి నిశ్చయించారని కులపెద్దల ఆగ్రహం
### జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధిత ఎంబిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్

**ఉరవకొండ, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న ఈరోజుల్లో ఉరవకొండలో జరిగిన అనాగరిక, అమానుష ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. విద్యావంతుడైన తన కుమారుడికి మంచి చదువుకున్న అమ్మాయిను చూసి పెళ్లి చేయాలని ఆ తండ్రి నిర్ణయించి నిశ్చితార్థం చేయడమే నేరమైంది. ఉన్న ఊరు, కట్టుబాట్ల మేరకు కాకుండా బయటి ఊరికి వెళ్లి ఎలా వివాహాన్ని నిశ్చంచావంటూ సదరు కుటుంబాన్ని కుల పెద్దలు కులం నుంచి 12 సంవత్సరాలు బహిష్కరించడం సంఛలనం రేకెత్తిస్తోంది. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముంటున్న మాజీ వార్డు సభ్యులు, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను సైతం ఆశ్రయించడం ఆసక్తికరంగా మారింది. బాధిత జోగి వెంకటేష్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ ఎంసీఏ వరకు చదివిన తన కుమారుడికి కర్నాటక రాష్ట్రంలోని స్థిరంగా ఉండే కుటుంబంలో చదువుకున్న అమ్మాయితో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈ విషయం కులంలోని పెద్దలకు నచ్చకపోవడంతో నీవు కట్టుబాట్లు తప్పి మన గుంపులో అమ్మాయిను కాకుండా వేరే గుంపులోని సంబంధాలు కలుపుకోకూడదంటూ కులం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఖంగుతిన్న బాధిత జోగి వెంకటేష్ నేను మన కులానికి చెందిన అమ్మాయితోనే నా కుమారుడికి పెళ్లి చేయాలనుకోవడం ఎలా తప్పవుతుందని పెద్ద మనుషులను ప్రశ్నించారు. దీంతో పెద్ద మనుషులు ఉద్యాల గ్రామంలో గత నెల 17న పంచాయతీ పెట్టి నీవు అక్కడికి రావాలని ఆదేశించగా ఆయన అక్కడికి పలువురు పెద్ద మనుషులతో కలిసి వెళ్లగా వివాహ నిశ్చయ తాంబూలాల సమయంలో తన వెంట వచ్చిన కుటుంబాలు సైతం కట్టుబాట్లు తప్పాయంటూ వారినుండి 1,200 రూపాయలు చొప్పున తప్పు కట్టించుకున్నారు. ఎవరూ తప్పు చేయకున్నా కేవలం తన వెంట వచ్చినందుకు తప్పు ఎలా వసూళు చేస్తారని తాను ప్రశ్నించగా నీవు పెళ్లి చేయాలని నిర్ణయించిన కుటుంబం జోగి కులం అని ఎలా నిరూ పిస్తావని చెప్పారని దీంతో >>2

# నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబరు 18:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు.వీరి రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా >>2

## నేటి నుంచి 24 వరకు

# మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

### ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం

### సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్‌షోలకు హాజరు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్,విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటిస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటిస్తూ వచ్చిన ఆయన కీలక పెట్టుబడులను సైతం సాధించగలిగారు. ఇక తాజాగా మరోసారి విదేశీ పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించబోతున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం లో పాల్గొనాల్సిందిగా ఇటీవలే ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆస్ట్రేలియా హైకమీషనర్ పిలిప్ గ్రీన్ ఏపీ మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పంపించారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా గవర్నమెంట్ ,స్పెషల్ విజిట్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం కావాల్సిందిగా నారా లోకేష్ పంపిన ఆహ్వానంలో పేర్కొంది. దీంతో,రేపటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించి. వివిధ యూనివర్సిటీలను సందర్శించనున్నారు. ఏపీ విద్యాశాఖమంత్రి...ఆయా యూనివర్సిటీల్లో ఆధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేయనున్నారు. మరోవైపు,వచ్చే నెల అంటే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా నిర్వహించే సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్‌షోలో పాల్గొననున్నారు. కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత విద్యాశాఖలో కీలక మార్పులు చేసిన మంత్రి నారా లోకేష్ ఈ పర్యటన తర్వాత మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అంశం ఉందనే చర్చ సాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

## అమీన్ పీర్ దర్గా ఉర్సుమహోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

### ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో అమీన్‌పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీఖాన్,బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి, టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులకు బురిడీ

**సేవాటిక్కెట్లు ఇప్పిస్తానని రూ.4.10లక్షలు మోసం**

**తిరుమల,అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు, సేవా టిక్కెట్లు ఇప్పిస్తానని హోంమంత్రి,టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులను దళారీ మోసం చేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడి నుండి ఏకంగా 4.10లక్షలు రూపాయలు గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా వసూలుచేసి ఆ తరువాత సెల్‌ఫోన్ స్విచ్ఛాప్ చేసేసి పరారయ్యాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీవారి సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని దళారీ అశోక్ తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన బజ్రంగ్ ఆమన్‌గోయల్‌ను దళారీ నమ్మించాడు. నిజమేనని నమ్మిన గోయల్ అతనికి అడిగిన 4.10లక్షలు రూపాయలు నగదును పంపాడు. చివరకు దర్శనాలు చేయించకపోగా సేవా టిక్కెట్లు ఇప్పించలేదు. దీంతో మోసపోయామని గ్రహించి టిటిడి విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశాడు. విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల వన్ టౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. ఇలాంటి దళారీల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి తెలిపింది.

# 359 'రూర్బన్' పంచాయతీలు

>> చేస్తారు. గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ విధానం కొత్తగా తీసుకొస్తున్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న రూర్బన్ పంచాయతీలకు రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా గ్రేడ్1 కార్యదర్శులను నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలు కాకుండా మిగిలిన పంచాయతీలను మూడు గ్రేడులుగా పునర్వర్గీకరణ చేస్తారు. ఈ మేరకు పంచాయతీల్లోని ఉద్యోగులు, అధికారుల పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్వ్యవస్థీకరణకు జిల్లాల నుంచి ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదనలు స్వీకరించింది. ఆయా పోస్టులకు ప్రత్యేక స్కేల్స్ నిర్ణయించింది. అదనపు ఆర్థిక భారం లేకుండా అధికారుల పేర్లు, హోదాను మార్పు చేయనున్నారు. ఇక మీదట పంచాయతీ సెక్రటరీ పోస్టు పేరును పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పిడిఒ)గా మార్చనున్నట్లు సమాచారం.

జూనియర్ అసిస్టెంట్ పోస్టుల అప్‌గ్రేడేషన్‌లో భాగంగా 1,097 సాంక్షన్డ్ స్ట్రెంగ్త్ నుండి 359 జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్‌కమ్‌బిల్ కలెక్టర్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించి రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు ఉద్యోన్నతులకు శిక్షణ తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా ఇంటర్‌కేడర్ ఉద్యోగోన్నతులకు రెండు వారాల సంస్థాగత శిక్షణ, ఒక సంవత్సరం ఆన్‌జాబ్ శిక్షణ అవసరమని నిర్ణయించింది. వేతన స్కేలు మార్పు లేకుండా మినిస్టీరియల్ సిబ్బందికి ఫీల్డ్ అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ ఇస్తారు. కొత్తగా డిప్యూటీ ఎంపిడిఒలను ఎంపిక చేయనున్నారు. ఇందులో భాగంగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణ పూర్తయిన తర్వాత కనీసం మూడు సంవత్సరాల పాటు రూర్బన్ పంచాయతీల్లో పిడిఒలుగా సేవలందించాలని, గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీరు పాటుపడాలని నిర్ణయించారు. పంచాయతీల్లో డెడికేటెడ్ ఐటి విభాగం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సర్‌ప్లస్ డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బందిని ఉపయోగించి గ్రామ పంచాయతీ రికార్డులను, పరిపాలనా ప్రక్రియలను డిజిటలైజ్ చేయిస్తారు. వర్క్‌ఫ్లో ఆటోమేషన్, రియల్‌టైమ్ పర్యవేక్షణకు ఒక డెడికేటెడ్ ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయడానికి డిజిటల్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకుంటారు. కొత్త విధానం ప్రకారం గ్రామ జనాభా, ఆదాయానికి తగ్గ సిబ్బంది అందుబాటులో ఉండేలా పంచాయతీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్నారు. వార్షికాదాయం ఆధారంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వర్గీకరించిన క్లస్టర్ విధానానికి స్వస్తి పలికారు. కొత్త విధానంలో మొత్తం పంచాయతీలను స్పెషల్‌తోపాటు మరో మూడు గ్రేడ్లుగా విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారి పీడీఓగా పేరు మార్చుతున్నారు. కొత్త విధానంలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు సిబ్బందికి ఎప్పటికప్పుడు పదోన్నతులు లభించనున్నాయి.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 7 వేల 244 క్లస్టర్ల స్థానంలో 13 వేల 351 గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేసేందుకు వీలుగా చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. కొత్త వ్యవస్థలో మొత్తం 13 వేల 351 మంది కార్యదర్శులు ఉంటారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో 359, ప్రథమ గ్రేడ్ పంచాయతీల్లో 3 వేల 82, ద్వితీయ గ్రేడ్ పంచాయతీల్లో 3వేల 163, తృతీయ గ్రేడ్ పంచాయతీల్లో 6 వేల 747 మంది సిబ్బంది ఉంటారు. వీరికి అనుబంధంగా స్పెషల్ గ్రేడ్‌లో 18 మంది, ప్రథమ గ్రేడ్‌లో 17 మంది, ద్వితీయ గ్రేడ్‌లో 8 మంది, తృతీయ గ్రేడ్‌లో ఆరుగురు సిబ్బంది సేవలందిస్తారు.

10 వేలకు పైగా జనాభా, కోటి రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ విభాగంలో చేర్చనున్నారు. అలాగే 5 వేలకు పైగా జనాభా కలిగిన గిరిజన ప్రాంతం కూడా స్పెషల్ గ్రేడ్ కిందికే రానుంది. 3 వేల నుంచి10 వేల లోపు జనాభా ఉండి, 30 లక్షల నుంచి కోటి వార్షిక ఆదాయం ఉండే మండల కేంద్రంలోని పంచాయతీని ప్రథమ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. 2 వేల 500 నుంచి 5 వేల జనాభా ఉండే మండల కేంద్ర గిరిజన పంచాయతీనీఈ కేటగిరీలోకే చేర్చనున్నారు. 2 నుంచి 3 వేలలోపు జనాభా ఉండే పంచాయతీని, 15 వందల నుంచి 2 వేల 500 లోపు జనాభా ఉండే గిరిజన పంచాయతీని ద్వితీయ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. ఇక 2 వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలు, 15 వందల లోపు జనాభా కలిగిన గిరిజన పంచాయతీలను తృతీయ గ్రేడ్ కేటగిరీలోకి చేర్చనున్నారు.స్పెషల్, గ్రేడ్1 పంచాయతీలను పట్టణ తరహా సేవలందించే రూర్బన్ వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో పురపాలక తరహాలో పరిపాలన, గ్రామీణ ప్రణాళిక, ప్రజారోగ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగాలు ఏర్పాటు చేస్తారు. పురపాలక తరహాలోనే ఇళ్లు, భవనాల నిర్మాణానికి అనుమతులు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు పంచాయతీల్లో కంట్రీ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రణాళిక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గ్రేడ్1 పంచాయతీల్లో పనిచేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనశ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్యాడర్‌లో పదోన్నతి కల్పించనున్నారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. వీరితో పాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్‌కమ్ బిల్ కలెక్టర్ల శ్రేణిని పెంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించనున్నారు. మినిస్టీరియల్, క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టుల మధ్య పరస్పర ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించనున్నారు.

## రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి

### పరిశీలిస్తామని హామీ ఇచ్చిన సీఎం

**అనంతపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు శనివారంమంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి, రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టమని కోరారు. జర్నలిస్టుగా 20 ఏళ్ల అనుభవం ఉండి, 58 సంవత్సరాలు పూర్తి చేసినవారు రాష్ట్రంలో 500 మందికి మించి ఉండరని తెలిపారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక భారం ఉండదని చెప్పారు. దేశంలో 19 రాష్ట్రాలలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రిటైర్ అయిన జర్నలిస్టుల పరిస్థితిని, ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న పెన్షన్ వివరాలు, వాటికి సంబంధించిన జీవోలతో కూడిన ఒక వినతి పత్రాన్ని సీఎంకు అందజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పరిశీలిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ గౌరవాధ్యక్షులు శిరందాసు నాగార్జున రావు, జనరల్ సెక్రటరీ జి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటరత్నం, జి.రామారావు, ట్రెజరర్ ఎంపీ రామారావు తదితరులు ఉన్నారు .



నాగార్జునసాగర్ పర్యటనకు విచ్చేసిన గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

## చిన్నారి వరల్డ్ రికార్డు

### అలవోకగా సంస్కృత శ్లోకాల పఠనం



**శ్రీకాకుళం, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సంస్కృత శ్లోకాలను రెండేళ్లు కూడా నిండని చిన్నారి అలవోకగా చెప్పేసి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. శ్రీకాకుళంజిల్లా పలాసకాశీబుగ్గకు చెందిన సీర సంజీవ్, డాక్టర్ వడిశ శాంతిల కుమార్తె సీర మయూరి (22నెలలు) అద్భుత ప్రదర్శన కనబర్చి ఏకధాటిగా 15కు పైగా శ్లోకాలను ఆలపించి నోబుల్ వరల్డ్ రికార్డ్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్సలో స్థానం కైవసం చేసుకుంది. వృత్తిరీత్యా మయూరి తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. చిన్నతనం నుంచే శ్లోకాలు, పద్యాలు పాడేది. ఆమెలోని ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఆమెకు శ్లోకాల పఠనంలో తర్ఫీదు నిచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మయూరి 15 శ్లోకాలు వినిపించింది. అత్యంత పిన్నవయసులో ఈ ఘనత సాధించినందుకు గానూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. దీంతో పాటు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ ఆమె పేరు నమోదైంది. ఇటీవల ఈ చిన్నారికి నిర్వాహకులు ధ్రువపత్రాన్ని అందించారు.

# పోలీసులకు బాదుడు అలవాటా?

>> అందచేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్,సీసీఎస్ ఇనస్పెక్టర్‌కు తదుపరి విచారణకు హాజరు నుంచి మినహాయింపునిచ్చారు. కర్నూలు సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్) పోలీసులు తనను అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని, భాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేసేలా ఆదేశించాలని,చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్ 2016లో హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఆ తర్వాత కేసు నమోదు చేసిన పోలీసులు కర్నూలు ఎస్ఐ ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకొని అది తప్పుడు కేసుగా పేర్కొంటూ 2018లో ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ బట్టు దేవానంద్...ఏ వివాలను ఆధారం చేసుకుని తప్పుడు కేసుగా తేల్చారన్న వివరాలు కోర్టు ముందు ఉంచలేదన్నారు. తుది నివేదికను దిగువ కోర్టులో దాఖలు చేయకపోవడంపై వివరణ ఇచ్చేందుకు ఎస్పీ,సీసీఎస్ ఇనస్పెక్టర్‌ను తమ ముందు హాజరుకావాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన విచారణకు వారిరువురూ హాజరయినట్లు సమాచారం, పిటీషనర్ తరపున సీనియర్ న్యాయవాది వి.రఘునాథ్ పోలీసుల తరపున జయంతి వాదనలు వినిపించారు.

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

>>తమ కుల ఆచారం ప్రకారం కర్నాటక రాష్ట్రం మోలకల్‌మూర్‌లో సూగేశ్వరస్వామి మఠంలో మన కుటుంబ వివరాల గ్రంథంను పరిశీలించండని కోరానని జోగి వెంకటేష్ తెలిపారు. ఈనెల 9వ తేదీన కుల పెద్దలు మఠంకు వెళ్లి వాటిని పరిశీలించగా తాను సంబంధం కలుపుకుంటున్న వారిది కూడా జోగి కులంగా నిర్ణయించారన్నారు. అయితే చాలా సంవత్సరాలుగా మన 6 గ్రామాల కులస్థులతోనే పెళ్లి చేసుకుంటున్నాము కనుక కొత్తవారితో మన కులం అయినా సంబంధాలు కలుపుకోవద్దని చెబుతూ తన కుటుంబంతోపాటు తన వెంట వచ్చిన వారిని కూడా కుల బహిష్కరణ చేశారని బాధిత జోగి వెంకటేష్ తెలిపారు. తన ఇంట్లో పెళ్లిళ్లు, చావులకు కనీసం తన ఇంటిలో మంచినీళ్లు తాగినా, భోంచేసినా వాళ్లు ఒక లక్ష రూపాయలు తప్పు చెల్లించి 12 సంవత్సరాలు కులబహిష్కరణకు గురి కావాల్సి వస్తుందని తన కుటుంబాన్ని 12 సంవత్సరాలు బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈక్రమంలో బాధితుడు జోగి వెంకటేష్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈనెల 13వ తేదీన పిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీపావళి పండుగ తరువాత ఈ విషయమై అధికారులు విచారణ చేసి తగిన ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

# బ్రహ్మోస్ కదిలితే పాక్ మసి

>> సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణులకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రి నంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పండుగలా ధాన్యం సేకరణ

>> ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక లేఖ విడుదల చేస్తామని తెలిపారు. ఎస్ఓపీ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. పీడీఎస్ కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షి స్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో బీ" పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ , సివిల్ సప్లై కార్పొరేషన్ జుది లీదీ ఢిల్లీ రావు వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, విజయ్ కుమార్ యాదవ్, ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

>> చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్26, ఎనస్థీషియా 12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల16, రాజమహేంద్రవరం16, విజయనగరం12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది. గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు 15, కడప 7, కర్నూల్ 4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న పరిచయాలు కూడా రాష్ట్రానికి అధిక సంఖ్యలో సీట్లు వచ్చేందుకు దోహద పడ్డాయి.తిరుపతి స్విమ్స్ మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## అఫ్ఘాన్‌పాక్ యుద్ధం ఆపడంనాకో లెక్కకాదు: ట్రంప్

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ అఫ్ఘాన్‌పై వైమానిక బాంబు దాడులు చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. రెండుదేశాలమధ్య యుద్ధం ఆపడం దాడులు కట్టడిచేయడం తనకో లెక్కకాదని చాలా సులువు అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే డ్యూరాండ్ లైన్ వెంబడి అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు అఫ్ఘాన్ దేశవాళి క్రికెటర్లు సహా మొత్తం పది మంది మరణించారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

## వారం - వర్జ్యం

19-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి మ.1.54
ఉత్తరఫల్గుణి సా.5.51
వర్జ్యం : రా.3.07-తె.4.52
దు.సా.4.07-సా.4.54
శుభసమయం:ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. తొందరపాటు వద్దు.

**వృషభం:**కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనసౌఖ్యం.

**మిథునం:** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :**పరిశ్రమలలో ఎదురైన ఆటంకాలు పరిష్కార దశకు వస్తాయి.

**సింహం:**క్రయ విక్రయాలలో లాభాలు రావు. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** బాధ్యతాయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవాన్ని పెంపొందించుకుంటారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి.

**ధనుస్సు:** తరచు దూర ప్రాంత ప్రయాణాలు చేయవలసి రావడం వలన శ్రమ అధికమవుతుంది.

**మకరం:** నిలకడ లేని గెలుపు కన్న దైవాన్ని బాగా నమ్ముకొని లాభపడుతారు.

**కుంభం:** మిత్ర వర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు, వ్యాపారానుకులత బాగుంటుంది.

**మీనం :** అధిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు. అనేక విషయాలలో సంయమనం పాటిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వచ్చే నెల డిఎ

>>రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## అల్పపీడనం

>> ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శనివారంసాయంత్రం 5గంటలకు విజయనగరం(జి) నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా(జి) ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి(జి) 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.

## నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

>> త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్చమిచ్చి ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

## పిఎం కిసాన్ పక్కదారి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారు. ఇప్పటికే 20 సార్లకు పైగా కేంద్రం ఈ నిధుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్రం ఇస్తున్న డబ్బులకు తమ వంతుగా కొంత డబ్బులు జమ చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నాయి. అయితే ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కేంద్రం అప్రమత్తమైంది. దీంతో పీఎం కిసాన్ నిధుల లబ్దిదారుల ఖాతాల్ని పరిశీలిస్తోంది. ఇందులో 31 లక్షల ఖాతాలపై కేంద్రం అనుమానాలు వ్యక్తం చేసింది. వీటిలో తాజాగా దాదాపు 19.02 లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్ని తనిఖీ చేయగా వీటిలో దాదాపు 93 శాతం ఖాతాల్లో అంటే 17.87 లక్షల మంది అనర్హత లేని భార్యా భర్తలైన లబ్దిదారులు ఇద్దరూ వేర్వేరుగా ఈ పథకం కింద వస్తున్న డబ్బుల్ని అక్రమంగా తీసుకుంటున్నట్లు తేలింది.



# స్వచ్ఛతలో దేశంలోనే ఉత్తమం శ్రీకాకుళం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాకుళం కార్పోరేషన్ పరిధి అసరవల్లి నుండి ఖాజీపేట రహదారిలో స్వచ్ భారత్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డును ఆనుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం మూడవ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం పంచాయితీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ జరుగుతూ లక్ష్యాల సాధన దిశగా సాగుతోందని స్పష్టం చేశారు. స్వచ్ఛత మన నిజ జీవితంలో భాగం కావాలని మన ప్రతీ ఆలోచనలో కూడా స్వచ్ఛత ఉండాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. నేడు వాయు కాలుష్య నివారణ థీమ్‌తో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరుగుతోందని, పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో వాయు కాలుష్యం కూడా పెరుగుతూ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ ఈ తరహా వాయు కాలుష్య ఇబ్బందితో బాధపడుతూ ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యపై మేల్కొని కాలినడక, సైకిల్ వాడకంపై దృష్టి సారించాలని కోరారు. డస్ట్ పొల్యూషన్ కూడా వాయు కాలుష్యానికి మరో కారణం అని, నిర్మాణాలు చేపట్టే సమయంలో చుట్టూ పరదాలతో కప్పి ధూళిని నియంత్రించాలని కోరారు. తల్లి పేరుపై ఓ చెట్టు నాటాలి అనే బృహత్తర కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ, మన కుటుంబాలలో జరిగే శుభకార్యాలలో సైతం పర్యావరణ హితమైన కార్యక్రమాలు చెయ్యడం అలవాటు చేసుకోవాలని కోరారు. గత సీజన్లో శ్రీకాకుళంలో ఇరవై ఐదు లక్షలలో పైగా మొక్కలను నాటడం జరిగిందని, ఇవి సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని స్పష్టం చేశారు. శనివారం అరసవల్లి పరిసరాల్లో స్వచ్ఛతహి సేవ కార్యక్రమం ద్వారాఇటు పర్యావరణం బాగు అవ్వడంతో పాటు మైదానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దేశంలోనే టాప్ 10లో శ్రీకాకుళం నిలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్దామని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో సైక్లింగ్ ట్రాక్‌లు అందుబాటులోకి తీసుకువచ్చి ఇటు పర్యావరణానికి, అటు ఆరోగ్యానికి మేలు కలిగేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సండేను అందరూ సైకిల్‌డేగా మార్చుకోవాలని కోరారు. గూగుల్ విశాఖకు రావడం చారిత్రాత్మకం అన్న రామ్మోహన్ నాయుడు ఈ విషయంలో కొందరు విమర్శలు చేస్తుండటం బాధాకరం అని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మారడం ద్వారా పవర్ ఇండస్ట్రీ, ఫుడ్ ఇండస్ట్రీ, టూరిజం ఇండస్ట్రీలు కూడా ఏర్పాటు అవుతాయని, తద్వారా 1.88 వేల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని జిల్లాలకు సమాంతరంగా ఐటి విప్లవం విస్తరిస్తోందని, నా వరకు కూడా జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పలాస విమానాశ్రయ ఏర్పాటు కోసం అందరితో కలసి ముందుకు వెళ్తున్నామని అందరికీ న్యాయం చేసే అడుగు ముందుకు వేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈఓ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు ఆలయంలో దీపావళి ఆస్థానం - ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం సోమవారం (రేపు)ఆగ మోక్తంగా నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటా మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరూవాత స్వామికి ప్రత్యేక పూజ,హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్సవర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గొని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన,తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## ముద్రణాలయంలో ఆయుధపూజ




**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దార్మికసంస్థ టిటిడి సమాచార విభాగంలో కీలకమైన ముద్రణాలయంలో శనివారం ఉదయం ఆయుధపూజ ఘనంగా జరిగింది. టిటిడి పరిపాలన భవనం ఎదురుగా ఉన్న ఈ ముద్రణాలయాన్ని అందంగా అలంకరించి అర్చకులు పూజలు చేశారు. అనంతరం డిటిపి, ఆఫ్‌సెట్; మిషన్‌సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ముద్రణాలయం డిప్యూటీ ఇఒ విజయకుమార్, పిఆర్‌ఒ నీలిమ,యూనియన్‌నాయకులు శ్రీనివాసన్, వికె శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పెరటాసిమాసం చివరిశనివారం ఉదయం తిరుమలకు వచ్చిన పలువురు ప్రముఖులు కేంద్ర సహాయమంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యేలు కళావెంకట్రావు, జైసూర్య, కర్నాటక బెంగూళూరు ఎమ్మెల్సీ గోవిందరాజు కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులను నమ్మొద్దు - అనుమానం వస్తే 155257కు చేయండి!




**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పిస్తామని దళారులు ఎవరైనా మాయమాటలు చెప్పినా నమ్మొద్దని, అనుమానం వస్తే 155257 టోల్‌ఫ్రీనంబర్‌కు తెలియజేయాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి ఉద్యోగులు, అర్చకులపేరుతో కొందరు దళారులు మాయమాటలు చెప్పి భక్తులను మోసం చేస్తున్నారనేది ఫిర్యాదులు అందాయన్నారు. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అందిన ఫిర్యాదులతో భక్తులు ఎవరూ కూడా శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి కోసం దళారులను నమ్మిమోసపోవదద్దని కోరారు. నకిలీ వ్యక్తుల నుండి భక్తులు డబ్బులు ఇవ్వరాదని, దళారులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులు దర్శనం, వసతి,ఆర్జితసేవలకు "టిటిదేవస్థానమ్స్.ఏపి.జివొవి.ఇన్‌లోనే బుక్‌చేసుకోవాలన్నారు. తిరుమలను శుభ్రంగా ఉంచడానికి అందరూ సహకరించాలని కోరారు. ఇటీవల అశోక్ అనే దళారీ తెలంగాణ భక్తుల నుండి నాలుగులక్షలు రూపాయలువసూలుచేసి పరారైన ఉదంతంతో టిటిడి విజ్ఞప్తిచేసింది.

## కల్తీ మద్యం సూత్రధారులు, పాత్రధారులకు చుక్కలు చూపిస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యంలో సూత్రధారులు,పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి,కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ళు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకల చెరువు,ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడ తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్థనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకే కల్తీ మద్యం తయారుచేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్,ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

## బ్రహ్మోత్సవ బహుమానం పెంపుపై వీడని సందిగ్ధత!

### - రూ.18వేలు ఇవ్వాలంటున్న ఉద్యోగ సంఘాలు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి::** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఏడాదిలోవరుసగా తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఇటీవల దిగ్విజయంగా ముగిశాయి. అశేష సంఖ్యలో దేశం నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులకు చిన్నపాటి అసౌకర్యం, లోటు పాట్లు లేకుండా చక్కటి ఏర్పాట్లుచేసిన టిటిడి యంత్రాంగం ,ఉద్యోగులు, జిల్లా యంత్రాంగం పనితీరును స్వయంగా సిఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రశంసించారు. ఇదే సమయంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాల బహుమానం కూడా టిటిడి ఉద్యోగులకు 18వేల రూపాయలు మంజూరు చేయాలనేది టిటిడి ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులు. గత ఏడాది 15,400 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం అధికారులు మంజూరుచేశారు. ఈ ఏడాది టిటిడి ధర్మకర్తలమండలి ఉండటంతో తమకందరికీ, తమ సేవలకు గుర్తింపుగా కొంత వరకు పెంచి బహుమానం ఇవ్వాలని ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, నాగార్జున, వెంకటేశ్,రవికుమార్, పవన్ తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల అనంతరం ఉద్యోగులకు గౌరవార్థంగా ఆన వాయితీగా బహుమానం మంజురుచేయడం జరుగుతుంది. ఈ ఏడాది తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో 16 వాహనసేవలను,మూలవిరాట్టును లక్షలాదిమంది భక్తులు ప్రశాంతంగా, సంతోషంగా వీక్షించడంలో ఉద్యోగుల సేవలు అనిర్వచనీయమనేది ఉద్యోగుల నేతలు నొక్కివక్కాణిస్తున్నారు. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు తొమ్మిదిరోజులు పాటు 7.30లక్షల మంది భక్తులు మూలవిరాట్టును,వాహనసేవలను దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరింది. గరుడసేవరోజుమాత్రమే మూడులక్షలమంది భక్తులు గరుడసేవను గ్యాలరీల్లోఉండి వీక్షించడం ప్రత్యేకత. 26లక్షలమందిపైగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీచేశారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమష్టిగా అందరి సహ కారంతో విజయవంతంగా నిర్వహించామనేది టిటిడి బోర్డు, అధికారులు అభిప్రాయం. టిటిడిలో 6,800మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు.

## పరకామణి చోరీ కేసు వివాదం

### ఎందరికి గుదిబండో!? - సిఐడి విచారణకు దిగితే ఏం జరగనుందో!? - టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు ఎందరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి క్రిమినల్ కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు హైకోర్టు ముందు కీలకంగా రానున్న చర్చ. ఈ బాగోతంపై హైకోర్టు న్యాయమూర్తి తీర్పు ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ అంతర్మథనం మొదలైంది. సాధారణంగా దేవుని సొమ్మును కాజేసిన వాడెవడైనా చట్టప్రకారం శిక్షించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉంది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. హైకోర్టు ఈ కేసును తిరిగి దర్యాప్తుకు సిఐడికి అప్పగిస్తే ఎవరెవరినీ విచారణ చేయనున్నారు?ఎందరి హస్తం ఉందనేది ?ఒక్కొక్కరు ఏ మేరకు నిందితుడు రవికుమార్ నుండి లాభపడ్డారనేది కూడా వెలుగుచూడనుంది.. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. ఇటీవల కొందరు ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పోలీసుల నుండి రికార్డులు స్వాధీనం చేసుకుని హైకోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశాలను పట్టించుకోకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది.

## నేటి నుంచి సీమ మీదుగా ఇంకొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటి నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి గుల్బర్గా నుంచి ధర్మవరం యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 19న ఆదివారం ఉదయం 09:35 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు,ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా,యాద్గీర్, షాహ్‌బాద్ స్టేషన్లలో నిలుస్తోంది.

**యశ్వంతపూర్‌బనారస్ ప్రత్యేక రైళ్లు:**

19,26 తేదీల్లో ఆదివారాల్లో యశ్వంతపూర్ నుంచి బనారస్ కు బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ యశ్వంతపూర్ నుంచి ఉదయం 07:00 గంటలకు బయలుదేరి, బనారస్‌కు 05:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బనారస్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరే ప్రత్యేక రైలు 22,29 తేదీల్లో బనారస్ నుంచి బయలుదేరి, బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

## ఎపిఎస్ఐడిసిలో 8 సబ్ డివిజన్ల మూసివేత

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు 18,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ పరిధి లోని 8 సబ్‌డివిజన్‌లను మూసివేసేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బంది ఎస్ఈ క్యాడర్ వరకు ఉన్నవారిని, పొరుగుసేవల సిబ్బందిని జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్ (సీఈ)లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొవ్వూరు, రాజమహేంద్రవరం, మాచర్ల, చిలకలూరిపేట, నందిగామ, జగ్గయ్యపేట ,అనంతపురం, నందికొట్కూరు సబ్ డివిజన్లను మూసేస్తారు. ఈ కార్యాలయాలన్నీ అద్దె భవానాల్లోనే కొనసాగుతున్నాయి. కొర్పొరేషన్‌కు బడ్జెట్ లేకపోవడంతో పాటు ఆయా పథకాలు చేపట్టే సమయంలో అందులో 15% నిర్వహణ వ్యయం కింద ఈ కార్పొరేషన్‌కు చెల్లిస్తారు. ప్రస్తుతం ఆ రూపేణా నిధులు రాకపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వడం కష్టమైంది. చాలా నెలలుగా వీరికి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ డివిజన్ల పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాలనూ సీఈల పరిధిలోకి తీసుకువస్తున్నారు. ఈ సిబ్బందికి అవసరమైన జీతాలు,నిర్వహణ ఖర్చులు ఏడాదికి రూ.12 కోట్లు చిన్న నీటిపారుదల విభాగం సీఈ నుంచి బడ్జెట్ కేటాయించేలా ఏర్పాటు చేసేందుకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులిచ్చారు. ఈ కార్పొరేషన్‌ను 1974లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ కింద 1,007 ఎత్తిపోతల పథకాలున్నాయి. 8.31 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఇవి నీరందిస్తాయి.

కార్పొరేషన్‌లో 22 మంది రెగ్యులర్ సిబ్బంది,మరో 155 మంది పొరుగుసేవల సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ కార్పొరేషన్ చేసే పనుల విలువలో 15% నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తున్నారు.

ఈ కార్పొరేషన్ ఎండి అధ్వర్యంలో రిజిష్టర్ కార్యాలయాన్ని సంబంధిత సిబ్బందితో కొనసాగిస్తారు. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ప్రకారం తుది విభజన జరిగే వరకు ఈ సంస్థలో సాంకేతిక, పాలనాపరమైన కార్యకలాపాలు కొనసాగుతాయి. చిన్న నీటిపారుదల, మధ్యతరహా నీటిపారుదల విభాగం చీఫ్ ఇంజనీరు వై.శ్రీనివాస్‌కు ఏజీ విజిలెన్స్ కమీషన్ లోని చీఫ్ టెక్నికల్ అధికారిగా అదనపు భాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

## పరిశుభ్రత జీవన విధానంలో భాగం కావాలి

### - సమాచార పౌర సంబంధాల సంచాలకుడు కె ఎస్ విశ్వనాథన్



స్వచ్ఛమైన గాలిపై ప్రతిన చేయిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుడు విశ్వనాథన్

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమోతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ వేస్ట్ ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టత - జాబ్ చార్ట్ విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టతను ఇచ్చింది.వారి పని ఒత్తిడి తగ్గించే దిశలో జాబ్ చార్ట్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయిలో ప్రజలకు 24 అందుబాటులో ఉండే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోంది. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వారికి పనులు చెబుతున్నారు. ఇది ఒత్తిడి పెంచుతోంది. దీని నుంచి వారిని బయటపడేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏఏ పనులు చేయాలనే విషయాలపై క్లారిటీ ఇస్తూ జాబ్ చార్ట్‌ను విడుదల చేసింది. అంతకు మించి పనులు ఇస్తే వాటిని రద్దు చేయొద్దని కూడా పేర్కొంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారి వద్ద ఆ ప్రాంత డేటా ఉంటుందన్న కారణంతో అన్ని శాఖల అధికారులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై ఆధారపడుతున్నారు. దీంతో వారు ఒకే సమయంలో వివిధ శాఖల పనులు చేయాల్సి వస్తోంది. ఇది వారిని మానసికంగా కుంగదీయడమే అన్నారు.

## 21 నుంచి 31 వరకు పోలీసు సంస్మరణ దినోత్సవాలు : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

### - విజయవాడలో ఓపెన్ హౌస్ (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమాలు

**విజయవాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్తప్రతినిధి::** దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి రోజూ ధైర్యంగా పోరాడుతూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళులర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ దినం పోలీసు సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవా భావానికి చిహ్నం. 1959 అక్టోబర్ 21న లడాఖ్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద భారత సరిహద్దులను కాపాడుతున్న దళిశీనీ విభాగానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కరమ్ సింగ్ నేతృత్వంలోని పెట్రోల్ పార్టీపై చైనా దళాలు ఆకస్మికంగా మెరుపుదాడి చేశాయి. ఆ సమయంలో అత్యంత ప్రతికూల వాతావరణంలో, సముద్రమట్టానికి 16,000 అడుగుల ఎత్తులో, ఆ పార్టీకి చెందిన పది మంది ధైర్యవంతమైన జవాన్లు శత్రువుతో చివరి శ్వాసవరకు పోరాడి వీరమరణం పొందారు. వారి అమరత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అక్టోబర్ 21వ తేదిని దేశం మొత్తం "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా పాటించడం జరుగుతోంది. ఈ నెల21 న ప్రారంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవం ఈ నెల 31న ముగుస్తాయి. అన్ని పోలీసు జిల్లాలు/కమిషనరేట్లు, బెటాలియన్లు మరియు శిక్షణ కళాశాలలు/కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 2. దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాల గురించి సమాజంలో అవగాహన కల్పించేందుకు అమరవీరుల స్మారకార్థం పోలీసు సిబ్బంది ఈ రోజుల్లో వరుస కార్యక్రమాలను చేపడతారు. అక్టోబర్ 21వ తేదీన 6వ బెటాలియన్, మంగళగిరిలో స్మృతి పరేడ్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా దేశంలో గత సంవత్సరంలో ప్రాణాలను అర్పించిన సిబ్బంది అందరి వివరాలను చదివి శ్రద్ధాంజలి ఘటిస్తారు. స్మృతి పరేడ్ ఆవరణలో అసువులు బాసిన అమరుల చిత్రపటాలను ప్రదర్శించడంతో పాటుగా వారు ప్రజా శ్రేయస్సు కోసం



శాంతి భద్రతల స్థాపనకోసం చేసిన కృషిని కథనాల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు రోజువారీ విధుల్లో, రెస్క్యూ ఆపరేషన్లలో, ప్రకృతి విపత్తులలో చేసిన ఉత్తమ పనితనాన్ని కూడా ఫోటోల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే పోలీస్ అధికారులు తమ అధికార పరిధిలోని అమరవీరుల పోలీసు సిబ్బంది గ్రామాలు/పట్టణాలు/పాఠశాలలను సందర్శిస్తారు మరియు అక్టోబర్ 22 నుండి 30 మధ్య కాలంలో సంబంధిత పోలీస్ స్టేషన్లలో వారి ఫోటోలను ఉంచడం, అమరులయిన పోలీసుల త్యాగాలను, వారు సమాజహితం కోసం చేసిన గొప్ప పనులను స్థానిక ప్రజానీకానికి వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేస్తారు. పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ అక్టోబర్ 22 నుండి 31 వరకు విజయవాడలో "ఓపెన్ హౌస్" (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమం.

# వరుస ఎన్‌కౌంటర్లు... భారీగా లొంగుబాట్లు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది" అంటూ భూమికోసం, భుక్తికోసం, పీడిత జనం విముక్తి కోసం అడవిబాట పట్టిన అన్నలపై పెరిగిన రాజ్య హింసతో అడవిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం అడవుల్లో సైనిక క్యాంపులు పెట్టి డ్రోన్స్ అత్యాధునిక పద్ధతిలో ఏరివేతకు దిగడంతో ఏడాదిగా నక్సలైట్లకు వరుస దెబ్బలు తగులుతున్నాయి. వచ్చేఏడాది మార్చి నాటికి భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం ప్రకటించి అందుకు తగినట్లుగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తుండగా దీని కారణంగా ఓవైపు వరుస ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండగా ఇంకోవైపు అంతకు రెట్టింపు సంఖ్యలో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్నారు. తమపై పోరాటం ఆపితే చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించగా వారికి మద్దతుగా ప్రజా సంఘాలు సైతం ఆందోళన చేసినా కేంద్రం ససేమిరా అనడంతో పోలీసుల కూంబింగ్ నిరంతరంగా కొనసాగుతూనే వుంది. ఈ క్రమంలో ఒకప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టులు నేడు ఉనికి కోసం పోరాటం చేయాల్సి వస్తోందని నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో వేల నుంచి వందలకు పడిపోయిన నక్సలైట్ల సంఖ్య పోలీసు గణాంకాల ప్రకారం పదులకు చేరింది. మావోయిస్టు పార్టీ గురించి దేశంలో అందరికి తెలిసిందే. ఒకప్పటి పీపుల్స్ వార్‌గా వుండి ఆ తరువాత సిపిఐ (ఎంఎల్)తో కలిసి మావోయిస్టుగా ఏర్పాటయ్యాక మావోయిస్టు పార్టీ ఓ వెలుగు వెలిగింది. 2004లో మావోయిస్టు పార్టీ ఏర్పాటవగా దాని తరువాత ఆ పార్టీ దేశంలోని అనేక రాష్ట్రాలలో తమ పట్టును కొనసాగించింది. ఆ సమయంలోనే ఉమ్మడి ఎపి సిఎం వై,ఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో జరిపిన చర్చలు దేశ వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు తీవ్రచర్చకు దారితీసింది. 1960లో బెంగాల్‌లో చారు మజుందార్ నాయకత్వంలో నక్సలైట్ల ఉద్యమం మొదలయ్యాక అనేక మార్పులకులోనైన మావోయిస్టు పార్టీ 2004లో పటిష్టమై ఆ తరువాత ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో వరుసగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది.

2004కు ముందే నక్సలైట్ల ఏరివేతకు ఏర్పాటైన గ్రే హౌండ్స్ చర్చల విఫలం తరువాత మావోయిస్టులపై వరుసగా దాడులు చేస్తూ వారి ఉనికిని ఉమ్మడి ఎపిలో నామమాత్రంగా చేయడంలో సఫలమయ్యింది. టెక్నాలజిని, ఉపగ్రహాలను వాడి పోలీసులు నక్సలైట్లపై పైచేయి సాధించారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో నల్లమలఅడవుల్లో పూర్తి ఆధిపత్యం కనబరచిన మావోయిస్టులు ఆతరువాత పట్టును



కోల్పోయి ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్, మహారాష్ట్రలకు వలసవెళ్లారు. ప్రస్తుతం నక్సలైట్ల ప్రభావిత జిల్లాలు ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్, సుకుమా, నారాయణపూర్‌లకే పరిమితమయ్యాయి. 2004 తరువాత మావోయిస్టులు కొంతకాలం ఉమ్మడి ఎపిసహా పలు ఒడిషా, బెంగాల్‌లలో పోలీసులపై దాడులకు పాల్పడ్డా 2014లో ఆపరేషన్ గ్రీన్ హంట్ మొదలవడంతో నక్సలైట్లపై పోలీసులు పైచేయి సాధించారు. ఈ సమయంలోనే సిఆర్‌పిఎఫ్‌లో కోబ్రా పేరిట ప్రత్యేక బలగాన్ని ఏర్పాటు చేసినక్సలైట్ల ఏరివేతకు రంగంలో దించారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను రద్దుచేశాక ప్రస్తుతం కగార్ కొనసాగుతోంది. మావోయిస్టుపార్టీ గురించి పోలీసులవద్ద వున్న గణాంకాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్‌లోనే వారి ఉనికి వుంది. దీని తరువాత మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో కొంతమేర వుంది. ఉమ్మడి ఎపి సహా ఒడిషాలో వారి సానుభూతిపరులు కొంతమేర వున్నారు.

అయినప్పటికీ ఈ మూడు రాష్ట్రాలలో నక్సలైట్ల వ్యతిరేక విభాగం బలంగానే వుండడంతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ చేస్తూనే వున్నారు. మావోయిస్టు పార్టీ గురించి పోలీసుల వద్ద వున్న రికార్డుల ప్రకారం కేంద్ర కమిటీలో 18 మందివరకు వుండగా ఇందులో తెలంగాణకు చెందిన వారు 12 మంది వున్నారు. వీరిలో పార్టీలో ఇటీవల తీవ్రంగా విభేధించిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, అలియాస్ భూపతితోపాటు మరో సీనియర్ నాయకుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు తమ అనుచరులతో కలిసి ఆయుధాలతోసహా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోయారు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ దివంగత నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సతీమణి పోతుల సుజాత సహా మరో ముగ్గురు ముఖ్య నాయకులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. వీరిబాటలో మరో 200మంది నక్సలైట్లు త్వరలో లొంగిపోతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలో ప్రకటించారు. ఇక మావోయిస్టు పార్టీ ప్రస్తుత కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియమితు డైనట్లు వార్తలు వచ్చినా దీనిని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. తిరుపతి నియామకాన్ని మల్లోజుల వేణుగోపాల్ రావు వ్యతిరేకించినట్లు వార్తలు రావడంతో ఈ కారణంగానే ఆయన తన అనుచరులతో ఆయుధాలతో సహా లొంగిపోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాక ఆయన స్థానం చాలా రోజుల పాటు ఖాళీగా వుంది. గతంలో నక్సలైట్ల ఉద్యమం మొదలైన తొలినాళ్లలో పార్టీ అగ్రనేతగా వున్న చారు మజుందార్ పోలీసు కాల్పుల్లో మరణించగా ఆ తరువాత ఆ స్థాయి నాయకుడుగా వున్న బసవరాజ్ ఎదురుకాల్పుల్లో మరణించారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ యూనిట్ వరకు వస్తే 72మంది వున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పార్టీలో వున్న వారి సంఖ్య 400 లోపేనని గణాంకాలు చెబుతున్నాయి. దీనిని మావోయిస్టు పార్టీఖండించడం గమనార్హం. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో ఆ పార్టీ ఉనికి ఇంకా బలంగానే వుందని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్ ఘడ్‌తో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కొంతభాగం కలిపివున్న నక్సలైట్ల కోట అబూజ్‌మడ్‌లో పోలీసులు ఇప్పటికేచాలా భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అబూజ్‌మడ్ పరిధిలో దివంగత మావోయిస్టు అగ్ర నాయకులు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ సహా అనేకమంది స్తూపాలు వుండగా వాటిని పోలీసులు బుల్డోజర్లతో కూల్చి వేశారు. ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి వేల సంఖ్యలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఒకప్పుడు ఇదే అబూజ్‌మడ్‌లో జనత సర్కారు పేరిట మావోయిస్టు పార్టీ దశాబ్దాల పాటు సమాంతర సర్కారు నిర్వహించడం విశేషం.ఇప్పుడు ఇదేప్రాంతంలో వారు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అబూజ్‌మడ్‌లో నక్సలైట్ల ఏరివేతకు పోలీసులు డ్రోన్లను వాడడంతో పాటు స్థానికులతోకలిసి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రస్తుతం ఆపరేషన్ కగార్ ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, ఝూర్కండ్‌లో వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ ప్రాంతంలో నక్సలైట్లు లేకుండా చేయాలని కేంద్రం నిర్ణయించడంతో దానికి అనుగుణంగా పోలీసు బలగాలు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఓవైపు నక్సలైట్ల ఏరివేతకు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు పార్టీలోవున్నకొద్దిమంది అగ్రనాయకులను కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చేలా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులచేత ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించింది. చిన్నాచితక నాయకులకన్నా ముఖ్య నాయకులుగా వయోభారంతో వున్న సెంట్రల్ కమిటీ సభ్యులు,రాష్ట్రస్థాయి నాయకుల లొంగుబాటుకు పోలీసుశాఖ తెరవెనుక వ్యూహాలను అమలుచేయసాగింది. లొంగిపోయిన నేతలకు భారీ పునరావాసప్యాకేజి అందించడంతోపాటు అవసరమైతే వారువిదేశాల్లో నివసించేందుకు ఏర్పాట్లు చేసేందుకు కూడా కేంద్రం అంగీకరించిందని తెలుస్తోంది. మావోయిస్టు పార్టీపై ఆపార్టీకిచెందిన వారిచేత విమర్శలు చేయించడం, లొంగిపోయిన వారిచేతపార్టీ తప్పిదాలను చెప్పించడం వంటివి చేయించాలని కేంద్రంవ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. ఈ విషయంలో పోలీసుబలగాలు ఇప్పటికే కొంతమేరవిజయం సాధించగా దీనిని మరింతగా అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ●

మావోయిస్టుల కట్టడికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తనవంతుగా పోలీసు విభాగాలకు సహాయం అందించడం మరో విశేషం. ఈ విషయంలో తెలంగాణ పోలీసు తరపున మొదటి అడుగు పడగా ఆ తరువాత ఇతరరాష్ట్రాలు కూడాలబ్ధిపొందాయని చెప్పాలి. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిషా,ఛత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా వుండగాఈ సమస్య నుంచి గట్టేందుకు ఆయా రాష్ట్రాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. అయితే వై.ఎస్‌రాజశేఖర్ రెడ్డి ఉమ్మడిఎపికి సిఎంగావున్న సమయంలో జరిగిన చర్చలు,అనంతర పరిణామాల నేపథ్యంలో నక్సలైట్ల ఉనికి చాలావరకు తగ్గింది. ఇదే సమయంలో నల్లమల అడవుల్లోని అనేక



ప్రాంతాలలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోయిస్టుఅగ్రనాయకులు హతమవడం,ఇదే సమయంలో చాలామందిమావోయిస్టులు లొంగిపోవడం జరిగాయి. ఇలా జరగడానికి అప్పట్లో ఉమ్మడి ఎపి పోలీసు విభాగం ఉపగ్రహాల సహాయం తీసుకోవడం కారణమని హక్కులసంఘాలు వెల్లడించాయి. ఉపగ్రహాల సహాయంతో నక్సలైట్ల కదలికలపై నిఘా వుంచి వారిని మట్టుపెట్టారని ఆరోపణలు వచ్చాయి. నక్సలైట్ల కదలికలపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరించేం దుకు ఇస్రోకు సంబంధించిన ఫోటోలను వాడుకోవాలని నిర్ణయించిన పోలీసు బలగాలు ఈ విషయంలో మెరుగైన ఫలితాలు అందుకున్నాయి.

విశ్లేషణ
బీహార్

# కింగా! మేకరా?

**ఎ.వి.వి ప్రసాద్**

ఇప్పుడు దేశంలో అందరి దృష్టి బీహార్ ఎన్నికల పైనే. అటు అధికార ఎన్డీయే కూటమి, ఇటు విపక్ష మహాఘట్ బంధన్ హోరాహోరీ పోరు నడుమ 'జన్ సురాజ్' అనే కొత్త పార్టీ రంగంలోకి ప్రవేశించడమే అందుకు కారణం. ఆ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్‌కిశోర్ (పికె)కు 'ఎన్నికల వ్యూహ కర్త' గా దేశమంతా పేరు రావడంతో ఆయన పార్టీ కూడా 'ఆప్' తరహాలోనే ప్రారంభంనుంచే సంచలనం సృష్టించింది. అయితే ఆయన వ్యక్తిగతంగా తెచ్చుకున్న పేరు ఎన్నికల్లో పార్టీకి ఎన్నిఓట్లు, సీట్లు సాధించగలదన్నదే ప్రశ్న. సుదీర్ఘ పాలనానుభవం గల నేతగా జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ మరోసారి సిఎం కావడానికి యధాశక్తి ప్రయత్నిస్తుండగా,మహాఘట్ బంధన్‌లోని ఆర్జేడీ నేత,లాలూ కుమారుడైన తేజస్వి యాదవ్ కూడా ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అయితే ఆ కూటమిలోని కాంగ్రెస్ ఆలోచనలు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాహుల్ జరిపిన ఓట్ అధికార యాత్ర తరువాత ఆ పార్టీ పరిస్థితి కొంత మెరుగుపడినట్లు కనిపించినా మొత్తంమీద గత ఎన్నికల్లో వచ్చిన19సీట్ల కంటే మించకపోవచ్చనీ,రెండు మూడు సీట్లు అదనంగా వస్తే రావచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్జేడీకి 75, బిజెపికి 74 సీట్లు ఉండడంతో ఈసారి కూడా అదే తరహాలో పోటీ ఉండవచ్చనుకొంటున్నారు. దానికి ముందు 2015 ఎన్నికల్లో ఆర్జేడీకి 80రాగా, జెడియుకు 71,కాంగ్రెస్‌కు 27సీట్లు లభించాయి. అదే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, జెడియుకు సమానంగా చెరో 12 సీట్లు లభించగా, ఆర్జేడీకి 4, కాంగ్రెస్‌కు 3 మాత్రమే లభించాయి. దీనిని బట్టి చూస్తే బిజెపి, జెడియు ఒక పక్క,ఆర్జేడీ,కాంగ్రెస్ మరో పక్క తమ బలాబలాలు తేల్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు స్పష్టమవుతుంది. బిజెపి, జెడియుకు కొన్ని పర్యాయాలు సీట్లలో హెచ్చు తగ్గులు ఉన్నా స్పష్టమైన ఓటుబ్యాంకు ఉంది. అలాగే ఆర్జేడీ, కాంగ్రెస్‌కు కూడా నికరంగా లభించే ఓట్లు ఉన్నాయి. ముఖ్యంగా అధికశాతం ఉన్న యాదవ ఓట్లు ఆర్జేడీకే ఎక్కువగా లభించడం గత ఎన్నికల్లో కనిపిస్తుంది. దశాబ్దాలుగా బీహార్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఒబిసిల్లో యాదవులు అత్యధికంగా దాదాపు 15 శాతం ఉన్నారు. తర్వాత కోయిరీలు దాదాపు 5 శాతం ఉన్నారు. ముస్లింలు దాదాపు 18 శాతంతో కీలకపాత్ర వహిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ముస్లిం ఓట్లను ఆర్జేడీ కూటమి 74శాతం పొందగా, ఎన్డీయే కూటమికి 5 శాతం లభించాయి. అంటే ముస్లిం ఓట్లు ఎటువంటి కీలకపాత్ర పోషిస్తున్నాయో అర్థమవుతుంది. బహుశా అందుకే



ప్రశాంత్ కిశోర్

కావొచ్చు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఈసారి 100 సీట్లలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిస్థితిలో జన్ సురాజ్ పోషించే పాత్ర ఏమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది. 18 యేళ్లుగా అధికారంలో ఉన్న నితీశ్ కుమార్‌వల్ల బీహార్ సాధించిన అభివృద్ధి ఏమీ లేదనీ, నిరుద్యోగం, వలసలు పెరిగిపోయాయనీ పికె తన ప్రచారంలో ప్రధానంగా ఆరోపిస్తున్నారు. కులం, కుటుంబ రాజకీయాల నుంచి బీహార్‌కు విముక్తి కలిగించవలసిన సమయం ఆసన్నమైందంటున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూసుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆయన సొంత పార్టీ జన్ సురాజ్ ను స్థాపించి యేడాది మాత్రమే అయింది. గత సంవత్సరం అక్టోబర్ 2న పార్టీ ప్రారంభించినప్పటి నుంచి సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాలకంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. అన్ని స్థానాలకు పోటీ చేయడంతో పాటు 150 సీట్లు తమకు కచ్చితంగా వస్తాయంటున్నారు. అభ్యర్థుల జాబితాలో వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూలు కులాల వారు ఎక్కువ. ఎటువంటి నేరచరిత్ర లేనివారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తానుపోటీ చేయడంలేదనీ, పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమనీ అంటున్నారు. తాను ఏ పార్టీతో జతకట్టబోనని పికె ప్రకటించినా, ఆర్జేడీ,కాంగ్రెస్‌తో ఆయన లోపాయికారీగా ఒక అవగాహనకు వచ్చారనే అభిప్రాయం వినిపిస్తోంది. అదేనిజమైతే అధిక సీట్లు సాధించి కింగ్ కావడం కంటే, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించగలరని తెలుస్తోంది. ఆయన చెబుతున్నట్లుగా జన్ సురాజ్‌పార్టీకి 150 సీట్లు వచ్చే పరిస్థితి లేకపోయినా మూడులేదా నాలుగుశాతం ఓట్లతో 20 నుంచి 25 సీట్లు సాధించగలదని అంటున్నారు. గతంలో ప్రధాని మోడీకి చాలా సన్నిహితంగా ఉన్న పికెతర్వాత విభేదాలు వచ్చినా తిరిగి చేతులుకలపడానికి కూడా అవకాశాలున్నాయి. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. పికె ఇప్పుడు సొంతపార్టీ రాజకీయవ్యూహంతో సాగుతున్నారు గనుక ఎన్నికల అనంతరం సమీకరణాలు ఎలామారినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఆర్జేడీ, బిజెపిమధ్య బలాబలాలు తేలవలసివచ్చినప్పుడు పికె ఎటు మొగ్గుచూపుతారనే అంశంపైనే కొత్త ప్రభుత్వం ఆధారపడి ఉంటుందనవచ్చు. రాహుల్ గాంధీ కూడా ఓట్ల చోరీ ప్రచారంతో కొంత సంచలనం సృష్టించినా, చెప్పిన 'హైడ్రోజన్ బాంబు' ఇప్పటికీ పేల్చకపోవడంతో ఆయన మాటలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నట్లే కనిపిస్తోంది. అంటే కాంగ్రెస్ కంటే జన్ సురాజ్ పార్టీయే ఎన్నికల అనంతరం కీలక పాత్ర పోషించవచ్చనీ, పికె కింగ్ మేకర్ పాత్రకే ప్రాధాన్యమిస్తారనీ భావిస్తున్నారు. బీహార్ రాజకీయాల్లోకి వేటగానిగా ప్రవేశించానని చెప్పిన పికె ఎంత వేటాడుతారో, లేక ఆయన్నే మిగిలిన పార్టీలు ఆడుకుంటాయో చూడాలి. బీహార్ ప్రజలు కూడా ఈసారి ఎవరిని విశ్వసించాలో తెలియని అయోమయంలో పడినట్లు కనిపిస్తోంది. ఈసారి అంచనాలకు భిన్నమైన ఫలితాలే లభించగలవని పరిశీలకులు అంటున్నారు. ●

దేశం
పెరూ

# కొత్త అధ్యక్షుడికీ 'జెన్‌జడ్' సవాళ్లు!

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా ఖండంలో చిన్న దేశం అయిన పెరూలో కూడా ఇప్పుడు జన్‌జడ్ ఆందోళనలు మిన్నంటాయి. ఫలితంగా ఉన్న అధ్యక్షురాలు పరారై ఇతర దేశానికి ఆశ్రయంకోసం పోవాల్సి వచ్చింది.ప్రస్తుత అధ్యక్షుడు జోస్ జెరీ కూడా రాజీనామా చేయాలన్నఆందోళనలు జెన్‌జడ్ కొనసాగిస్తోంది. పట్టుమని పదిరోజులు కూడా కాకముందే కొత్త అధ్యక్షుడికి జెన్‌జడ్ నిరసనల సెగ తీవ్రస్థాయిలోనే ఎదురైంది. నేపాల్, ఫిలిప్పీన్స్,ఇండోనేసియా, కెన్యా, మొరాకోల్లో భారీఎత్తున ఎగిసిపడిన ఈ జన్‌జడ్ ఆందోళనలు పెరూను కూడా చుట్టుముట్టాయి. ఆందోళనకారులు నల్ల జెండాలు ధరించి వీధుల్లోకి వచ్చి నినాదాలు ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు.ఒకప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో చోటు చేసుకున్న ఘర్షణలు హింసాత్మక సంఘటనలే ఇప్పుడు పెరూలో కూడా నెలకొన్నాయి.సుమారు వందమందికిపైగా గాయపడ్డారు. వీరిలో 80 మందివరకూ పోలీసులు పదిమంది జర్నలిస్టులు కూడా ఉన్నారు. మంచి వేతనాలు, పింఛన్లు అమలుచేయాలని, అవినీతిని అరికట్టాలని, అవినీతిని నిర్మూలించలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ జన్‌జెడ్ యువతరం తమ ఆందోళనలు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే దశాబ్దకాలంలో ఏడో అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితమే ప్రమాణం చేసిన జోస్‌జెరీ కూడా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అతడు ఒక మహిళపై లైంగిక దాడి చేసాడని, పదవిలో కొనసాగేందుకు ఎంతమాత్రం అర్హుడు కాదని, అలాగే సంక్షేమకారక ప్రభుత్వం దిశగా తాను పనిచేస్తానని చెప్పినా నిరసనకారులు విశ్వసించడంలేదు. ప్రమాణం చేసిన వారం రోజుల్లోపే ఆయనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు మొత్తం దిగిపోవాలంటూ నిరసనకారులు మరింత రెచ్చిపోతున్నారు. అవినీతిని సమూలంగా నిర్మూలించే ఆరుచట్టాలను నిర్వీర్యంచేసారని తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం దిగిపోవాలంటూవారు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను కట్టడిచేయాలని, తుదముట్టించేందుకు తనకు కొన్ని విస్తృత అధికారాలు కావాలని పార్లమెంటులోకూడా ప్రసంగించేందుకు వచ్చిన జోస్‌జెరీ ఆందోళనకు జడిసేది లేదని, రాజీనామా చేసే ప్రసక్తేలేదని మొండికేసారు.అయితే ఆందోళనల్లో కాల్పుల సంఘటనపై విచారణ జరిపిస్తామని హామీ మాత్రం ఇచ్చారు.చనిపోయింది హిప్‌హాప్ గాయకుడు ఎడ్యురాడో రూయిజ్ కావడంతో నిరసనలు మరింతపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో చెలరేగిన యువతరం ఆందోళనలతరహాలోనే ఇప్పుడు పెరూలో కూడా ఉన్నాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న దేశంగా నిలిచింది. అయితే దేశంలో ప్రజ్వరిల్లిన ఈ ఉద్యమం మళ్లీ ప్రభుత్వాన్ని కుప్పకూల్చే స్థితికితెచ్చింది. బ్రెజిల్ అర్జంటీనాల తర్వాత దక్షిణ అమెరికా ఖండంలో మూడో అతి పెద్ద దేశం అయినా ఇటీవలికాలంలో చెలరేగిన హింస గతంలో ఎన్నడూ కూడా సంభవించ లేదు.




జోస్ జెరీ

కారణం ప్రభుత్వాల్లో పారదర్శకత ఉండా లని, ప్రజల సంక్షేమం, ఉపాధికల్పన వంటివి రానురాను కనుమరుగవుతున్నాయన్న ఆక్రోశం అక్కడి యువతలో పేరుకునిపోయాయి. గత అధ్యక్షురాలు డినా బోలువార్టేను పెరూకాంగ్రెస్ తొలగించి ఆయన స్థానంలో 38ఏళ్ల న్యాయవాది జోస్‌జెరిని నియమించింది. నేరాలను కట్టడి చేయడంలో డెన్ బోలువార్టే ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వంలో ఎంతమాత్రం కొనసాగేందుకు వీలులేదంటూ ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో వెంటనే తొలగించడం, ఆపై జోస్‌జెరీ నియామకం చకచకా జరిగిపోయాయి. అయితే జెరీ నాయకత్వంపై జెన్‌జెడ్‌కు నమ్మకంలేదు. ఎందుకంటే దేశంలో ప్రజలను బెదిరించి దోపిడీ చేస్తున్న ఫిర్యాదులు 15,989కిపైగా వచ్చాయి. గత ఏడాదికంటే 28శాతం పెరిగిపోయాయి. రెండేళ్ల క్రితం కూడా ఇలాంటి ఉద్యమమే నడిచింది. అయితే ఆనాటి ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసింది.ప్రభుత్వం అధికార దమనకాండ నిర్వహించిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. 50మందికిపైగా ఆనాడు చనిపోయారు. అయితే ఇప్పటి ఆందోళన వేరుగాఉంది.అవినీతి,నేరాలను సమూలంగా కట్టడిచేసే ప్రభుత్వం కావాలని, అలాగే యువతరానికి ఉపాధి భరోసాతోపాటు పింఛన్లు కూడా కల్పించాలంటూ ఆందోళనలు కొనసాగాయి. కొత్త ఉద్యమం నెలరోజులనుంచే ప్రారంభమైనా పెరూలో కొత్తఅధ్యక్షుడికి సైతం ఈనిరసన సెగలు తగిలాయి.అందుకు కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. జోస్‌జెరీదికూడా నిరంకుశ మనస్తత్వమేనని,గతంలో ఒక మహిళపై అత్యాచారం చేసారన్న ఆరోపణలున్నాయి. పెరూలో లైంగిక హింస ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తారు.అందువల్లనే ఇప్పుడు జెన్‌జడ్‌తరం ప్రస్తుత అధ్యక్షుడు కూడా దిగిపోవాలని, అసలు మొత్తంప్రభుత్వం రాజీనామాచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఉన్నారు. అంతేకాకుండా జోస్‌జెరీ రద్దుచేసిన చట్టాలను పునరుద్ధరించాలని,నేరాలను కట్టడిచేయాలంటే ఈచట్టాలే ముఖ్యమని ఆందోళనకారులు చెపుతున్నారు.వీటిని రద్దుచేయడంవల్ల క్రిమినల్ ముఠాలకు మద్దతిచ్చినట్లయిందని జోస్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు జెన్‌జడ్ నిరసనల్లో పాల్గొంటున్న మహిళలే అధికశాతం జోస్‌ని అంగీకరించడంలేదు. రేపిస్ట్ జెరీ అని నినాదాలుచేస్తూ చప్పట్లుకొడుతూ దిగిపోవాలంటూ డిమాండ్ చేస్తుండటం కొత్త అధ్యక్షుడికి ఆదిలోనే సవాళ్లు ఎదుర్కొనక తప్పడంలేదు.కేవలం పింఛన్ఒక్కటే కాకుండా ఇతరత్రా ప్రజల్లో అభద్రతాభావం పెరిగింది. ప్రభుత్వ సామర్థ్యంపై అపనమ్మకం ఏర్పడింది. అవినీతిని కట్టడిచేయలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ ఈయువతరం వీధుల్లోకి రావడంతో ఇపుడు పెరూ మొత్తం అసంతృప్తిజ్వాలల్లో రగిలిపోతున్నది. రాజీనామాకు మొండికేసిన కొత్త అధ్యక్షుడు జోస్‌జెరీ ఈసవాళ్లను ఎలా ఎదుర్కొంటారన్నదే ఇప్పుడు ఆదేశంలోరాజకీయ పరిశీలకులకు అంతుబట్టకుండా ఉంది. ●

# బిసి రిజర్వేషన్ల రక్షణ కవచం తొమ్మిదో షెడ్యూల్

**పుల్లెంల గణేష్**

భారతీయ పౌర సమాజంలో ప్రస్తుతం అంతర్గతంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలల్లో అతిపెద్దది కుల గణనతో కూడిన జనగణన. మరీ ముఖ్యంగా చెప్పాలంటే బీసీ కులాల సమస్యలే నేడు దేశసమస్య. మరిఇంత పెద్ద సమస్యకి శాశ్వత పరిష్కార మార్గం చూపించకుండా, అగ్రకుల పాలకవర్గాలు తరతరాలుగా బీసీల స్థితిగతులను మార్చడానికి పాటుపడడం లేదు అంటే ఉద్దేశపూర్వకంగానే ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలక వర్గాలు పార్టీలకతీతంగా బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా నిరూపించుకుంటున్నారు కదా. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమకాలీన అంశాల్లో బీసీకులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలనే అంశం విపరీతంగా చర్చకు వస్తున్నది. అందుకు ప్రధాన కారణం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కమిటీ తీర్మానంలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ముందుగా వివిధ సామాజిక వర్గం వారీగా కులగణన చేపట్టి 56 బీసీ కులాలు,18ఎస్సీ కులాలు,12ఎస్టి కులాలు,15అగ్రకులాలు ఉన్నాయని లెక్కించడం జరిగింది.ఐతే భారత రాజ్యాంగంలో 50 శాతం పైబడి రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేనప్పటికీ ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో(1992) ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు మించకూడదని తీర్పునివ్వగా, నేడు స్థానిక సంస్థల్లో కూడా 50 శాతం రిజర్వేషన్స్ మించకూడదని ఆధునిక అనాగరిక చర్యకు నిదర్శనం. ఎందుకంటే భారతదేశం అంటేనే విభిన్న సంస్కృతుల సమ్మేళనం కాబట్టి జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం సామాజిక, రాజకీయ, ఆర్థిక ఇలా సమస్తరంగాల్లో సమాన వాట దక్కాలి. అదే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వంతో కూడిన స్వాతంత్ర, గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కాబట్టి భారతీయ కుల, మత అసమానత సమాజంలో సామాజిక రుగ్మతలని రూపుమాపడానికి సమసమాజ నిర్మాణంలో భాగంగా భారత రాజ్యాంగంలో రిజర్వేషన్స్ పొందుపరచబడం వాటి ఉద్దేశం తప్ప, ఆర్థికంగా వెనుకబడ్డారని నెపంతో రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా అగ్రకులాలని ఆకర్షించడానికి 5 శాతంకూడా లేని అగ్రకుల పేదల కోసం ఆర్థిక అంశాల పేదరికన్ని జోడించి ఈ ఈ బ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం అంటే ఒక రకంగా దేశంలో తరతరాలుగా ఏ ఆధారం లేక కడు పేదరికంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్నాయి. అగ్రకులాల నుండి ఎలాంటి సామాజిక రాజకీయ పోరాటలు జరగనప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, ఒకవిధంగా అణగారిన వర్గాల రిజర్వేషన్స్ పెంచకుండా అగ్రకులాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మరింత ఉపయోగకరంగా ఉండడం గమనర్హం. ఇకపోతే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకి ఇస్తామని జీవో.9 ను తీసుకురవడం గమనార్హం.కానీ ఈ ఒక్క జీవో హైకోర్టులో టెక్నికల్‌గా బలపడలేక కోర్టు ఈ ఒక్క అంశంపై స్టే ఇవ్వడం జరిగింది.ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా అక్కడ కూడా హైకోర్టు తీర్పును సమర్థించడం అంటే, తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ బిసిల 42 శాతం రిజర్వేషన్ల పట్ల నిబద్ధతతో లేదని నిరూపించుకుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి,అగ్ర నాయకత్వం అయిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కేంద్రప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేసి పార్లమెంటు చట్టం ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ




రిజర్వేషన్ల అంశాన్ని పెట్టించి శాశ్వత పరిష్కార మార్గం చూపే వజ్రకవచం లాంటి రక్షణ చట్టాన్ని తేవాల్సి ఉండే, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాష్ట్ర నాయకత్వం బీసీల అభివృద్ధి పట్ల నిబద్ధతో లేదని స్పష్టంగా నిరూపితం అవుతున్నది. అదేవిధంగా రాష్ట్రంలో సామాజిక, రాజకీయ పోరాటం చేసే బీసీ సంఘాలు,నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకి 42 శాతంరిజర్వేషన్స్ ఇవ్వాలనే అంశంపై దృష్టి పెడుతున్నారు తప్ప, విద్యా,ఉద్యోగ అంశాల్లో కూడా సమాజంలో 56 శాతం ఉన్న బీసీలకు కనీసం 42శాతం ఐన విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై పోరాటం చేయకపోవడం రాష్ట్రంలో బీసీ సమాజంలో సరైన అవగాహన, చైతన్యం లేదని చెప్పడానికి నిదర్శనం. నాడు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అంబేద్కర్ వెంట ఎస్సీ, ఎస్టీలు ఉండబట్టి రాజ్యాంగబద్ధ విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి. కానీ అంబేద్కర్ వెంట నడవకుండా, అగ్రవర్ణ నాయకుల పెత్తనం ఉండే కాంగ్రెస్‌లోని పెద్దల మాయలోపడి నాడు బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోలేకపోయారు. తర్వాత మండల కమిషన్ ఉద్యమంలో బీసీలు అధికంగా పాల్గొని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించుకోలేకపోయారు. గతంలో మండల కమిషన్ సిఫారసులని అమలు చేయాలని మాన్యశ్రీ కాన్షీరాం దాదాపు రెండు నెలల పాటుపార్లమెంట్ ముందు టెంట్ వేసుకొని ధర్నా చేయడం మూలంగా వి.పి.సింగ్ ప్రభుత్వం ఓబిసిలకి విద్య, ఉద్యోగాల్లో 27 రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టం చేయడం గమనించడం. అందులో భాగంగానే ఆయా రాష్ట్రాల్లో ఉన్న బీసీకులాలకు తగిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వగలుగుతున్నాయి. కానీ ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రం ఆ రాష్ట్రంలో ఉన్న సామాజిక, రాజకీయ చైతన్యం మూలంగా పార్టీలకతీతంగా నాటి ముఖ్యమంత్రి ఐన జయలలిత కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీల కోసం 69 శాతం రిజర్వేషన్స్ సాధించుకొని రక్షణ కవచం లాంటి 9వ షెడ్యూల్లో పెట్టించుకోవడం గమనార్హం. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా 9 వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్స్ అంశాన్ని పెట్టించి బలమైన రక్షణ కవచం తీసుకురావాలని కొందరు పెద్దలు 42 శాతం రిజర్వే షన్స్ సాధన సమితి పేరుతో బలమైన సామాజిక, రాజ కీయ పోరాటలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతంరిజర్వేషన్స్ సాధించడం కోసం పార్టీలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే అగ్రకుల పార్టీలలో ఉండే ఆధిపత్య పాలక వర్గాల మధ్య ఉండే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక స్వార్థ స్వభావం ఏవిధంగా ఉందో బహిర్గతంగా నిరూపణ కబడుతున్నది.కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకి, బిఆర్ఎస్ నాయకులకు, బిజెపి నాయకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై బలమైన సామాజిక రాజకీయ పోరాటాలుచేసి బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించలేకపోతున్నారు.ఇందులో ఉన్న సత్యాన్ని గ్రహించి 56 శాతం ఉన్న బీసీ సమాజం అగ్రకుల నాయకులకు అభిముఖంగా స్వశక్తిగా, స్వధర్మంతో స్వీయ రాజకీయ వేదికతో పోరాటం చేసి బీసీ సమాజమే తమ హక్కులను సాధించుకోవాలి తప్ప, అగ్రకుల పార్టీ నాయకులపై ఆధారపడడం అంటే, బలమైన జనబలాన్ని కలిగిఉండి,తమశక్తిని తాము తెలుసుకోకపోవడం అంటే బీసీలు స్వీయ పరీక్ష చేసుకోవాలి. ఇకనైనా బిసి సమాజం ఈ అగ్రకుల పాలక వర్గాలైన రెడ్డి, వెలమ,కమ్మ భూస్వామ్య రాజకీయ, పెట్టుబడిదారుల క్షుద్ర రాజకీయాలను గమనిస్తూ స్వీయ రాజకీయ పార్టీ వేదికగా స్వశక్తి,స్వధర్మ రాజకీయాలు చేస్తూ.. ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు వంటి బీసీ నాయకత్వం కలిగిన ప్రభుత్వాలని ఆదర్శంగా తీసుకొని తెలంగాణరాష్ట్రంలో కూడా బీసీ కులాల ఆధ్వర్యంలో బలమైన నాయకత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రంలో అగ్రకులాలకి అభిముఖంగా బీసీలసామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని,ఐక్యతని ప్రదర్శించి రాష్ట్రం,కేంద్రంలో బీసీల నాయకత్వాన ప్రభుత్వాలనిఏర్పా టు చేసినప్పుడే ఒక్క బీసీలవే కాదు, ఎస్సీ,ఎస్టీల అణగారిన వర్గాల తరతరాల సకల సమస్యలకి శాశ్వత పరిష్కార మార్గం చూపబడుతాది అనే చారిత్రక సత్యాన్నిఅందరూ గ్రహించాలి. ●

# మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది!

**పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్ర విమర్శలు**




**కాబూల్, అక్టోబరు 18:** పాకిస్థాన్–అఫ్ఘానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లుసహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీంమునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్ఘాన్ మాజీ ఎంపి మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికిచర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్ఘాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే..

మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తు పెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు. ఇక, అఫ్ఘాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి ఆమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్ఘాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్–అఫ్ఘాన్ మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) ప్రకటించింది. 48 గంటపల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.

# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు

**- ముగ్గురు క్రికెటర్లతో సహా 8 మంది మృతి - మరో ఏడుగురికి గాయాలు - పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ - భారత్ సహా ప్రపంచ దేశాలు ఖండన - దాడులు మా పనే: పాక్ అంగీకారం - తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ - భారత్‌పై మళ్లీ అణు బెదిరింపులు**



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్, అఫ్ఘన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. ఈస్ట్రన్ పాక్టికా ప్రావిన్స్‌పై శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు అఫ్ఘన్ క్రికెటర్లు ఉన్నారు. ఆ ముగ్గురిని కబీర్, సిగ్బతుల్లా, హారూన్‌లుగా గుర్తించినట్లు అఫ్ఘన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాక్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని షరానా నుంచి ఉర్గున్‌కు తిరిగొచ్చి సమావేశమై ఉండగా దాడి జరిగిందని అఫ్ఘన్ అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్ దాడిని పిరికిపంద చర్యగా తాలిబన్ ప్రభుత్వం అభివర్ణించింది. భారత్ సహ ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దాడికి నిరసనగా, పాకిస్థాన్‌తో జరగాల్సి న త్రైపాక్షి క టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఎసిబి) ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సి న ఈ ట్రైసిరీస్ అనిశ్చితిలో పడింది. అయితే, ఆఫ్ఘన్ సరిహద్దుల్లోని టీటీపీ అనుబంధ సంస్థ అయిన హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులు చేశామని పాక్ అంగీకరించింది. ఈ ఘటనపై ఆఫ్గన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్తాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. భారత్ ఏదైనా రెచ్చగొట్టే చర్యకు పాల్పడితే తమ నుంచి నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. పాక్‌లో ఉంటున్న అఫ్ఘనిస్తానీలు వెంటనే దేశాన్ని వీడాలని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. పాక్ భూభాగం, ఇక్కడి వనరులు 250 మిలియన్‌ల మంది పాక్ పౌరులకేనని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం ఉన్న ఏ దేశం విదేశీ భూమి, వనరులపై ఆధారపడదని అన్నారు. అఫ్ఘనిస్తానీల కోసం కాబుల్‌లో ఇస్లామిక్ ప్రభుత్వం ఒకటి ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్తాన్– అఫ్ఘనిస్తాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో లంచ్ సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. పాక్ దాడి చేసిందో లేదా అఫ్గాన్ నుంచి దాడి జరుగుతుందో నాకు అర్థమైంది. నేను గానీ దానిని పరిష్కరించాల్సి వస్తే, దాన్ని పరిష్కరించడం నాకు సులభం అని వ్యాఖ్యానించారు.



## ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా?

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్–రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంతో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ సమావేశం వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసిసికి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంటును అమలు చేయడానికి సభ్య దేశాలపై అధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగు దేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసిసిలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్‌లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది.

## ప్రశాంత్‌కిశోర్‌కు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ ప్రశంసలు!

**పాట్నా, అక్టోబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో జన్ సూరజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ చేపట్టిన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ కచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. హరివంశ్ మాట్లాడుతూ, ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోవడం మానేసిన కీలకమైన ప్రజా సమస్యలను ప్రశాంత్ కిశోర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. అయితే, ఈ సమస్యలకు పరిష్కారం దొరకడానికి చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. పీకే లేవనెత్తుతున్న అంశాలను ప్రస్తుతం ఇతర పార్టీలు కూడా ప్రస్తావిస్తున్నప్పటికీ, వాటికి తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ రాజకీయ విధానాన్ని ఆయన ప్రముఖ సోషలిస్టు నేతలు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియాలతో పోల్చారు. 1967 నాటికి ఆ నేతలు లేవనెత్తిన ప్రజా సమస్యలు రాజకీయాలను ఎలా ప్రభావితం చేశాయో గుర్తుచేశారు. అదేవిధంగా, ప్రశాంత్ కిశోర్ ప్రస్తావిస్తున్న అంశాలు కూడా భవిష్యత్తులో బీహార్ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆయన అంచనా వేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు.

## రిజర్వుబ్యాంకు బంగారం నిల్వలు రూ.9 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** భారత రిజర్వ్ బ్యాంక్ పెద్ద ఎత్తున బంగారం కొనుగోళ్లు జరుపుతోంది. ఇప్పుడు చరిత్రలో తొలిసారి భారత్‌లో బంగారం నిల్వలు 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. చరిత్రలో ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఈ మేరకు ఆర్బీఐ ఇటీవల విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన డేటా విడుదల చేసింది. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల కూడా ఆర్బీఐ గోల్డ్ కొనుగోలు చేస్తోంది. మొత్తం భారత్‌లో బంగారం నిల్వలు ఇటీవల వారం వ్యవధిలోనే 3.595 బిలియన్ డాలర్లు పెరిగి విలువ అక్టోబర్ 10 నాటికి 102.365 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 9 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. అయితే ఇక్కడ బంగారం నిల్వలు పెరిగినా ఓవరాల్‌గా విదేశీ మారకం నిల్వలు మాత్రం తగ్గాయి. ఇది 2.18 బిలియన్ డాలర్లకుపైగా తగ్గి 697.784 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్‌ల్లో బంగారం నిల్వలు 14.7 శాతానికి చేరగా 1996–97 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత దశాబ్ద కాలంలో భారత్.. బంగారం నిల్వల్ని వేగంగా పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో విదేశీ మారకంలో అప్పుడు 7 శాతంగా ఉండగా ఇప్పుడు రెట్టింపు చేస్కొని ఏకంగా 15 శాతానికి పెంచుకోవడం విశేషం. ఇది కేంద్ర బ్యాంక్ బంగారం కొనుగోలు చేయడాన్ని ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తుందని చెప్పొచ్చు. ఏదేమైనా గతేడాది కంటే ఈ సంవత్సరం.. ఆర్బీఐ బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేయలేదు.

## ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి.

# 27 నెలలుగా జీతాలే లేవు..

## పంచాయితీ ఆఫీసు ముందే వాటర్ మ్యాన్ ఆత్మహత్య!




**కాలాబురాగి, అక్టోబరు 18:** 27 నెలలుగా జీతం రావడం లేదన్న మనస్తాపం ఒకపక్క.. అధికారుల వేధింపులు మరోపక్క. తాళలేక ఓ వాటర్ మ్యాన్ తాను పనిచేస్తున్న పంచాయతీ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హులంగనూరు గ్రామ పంచాయతీలో 2016 నుంచి వాటర్ మ్యాన్‌గా పనిచేస్తున్న చికూస నాయక అనే వ్యక్తి, తనకు రావాల్సి న జీతాల కోసం ఏళ్లుగా పోరాడుతున్నాడు. తన ఆవేదనను వివరిస్తూ రాసిన సూసైడ్ నోట్‌లో పలు కీలక విషయాలను వెల్లడించాడు. నాకు 27 నెలలుగా జీతం రాలేదు. ఈ విషయంపై పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), గ్రామ పంచాయతీ అధ్యక్షురాలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. చివరికి జిల్లా పంచాయతీ సీఈఓను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పీడీఓ రామే గౌడ, పంచాయతీ అధ్యక్షురాలి భర్త మోహన్ కుమార్ తనను మానసికంగా తీవ్రంగా వేధించారని చికూస నాయక ఆరోపించాడు. సెలవు అడిగితే నా స్థానంలో వేరే వ్యక్తిని చూసుకుని వెళ్లమనేవారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసులోనే ఉండమని బలవంతం చేసేవారు. వారి వేధింపుల వల్లే నేను చనిపోతున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూసైడ్ నోట్‌లో కోరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా పీడీఓ, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఆమె భర్తపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పంచాయతీ సీఈఓ స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీడీఓ రామే గౌడను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దురదృష్టకర సంఘటనపై కర్ణాటక బీజేపీ, సిద్ధరామయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మహత్యల భాగ్యంలో మరో ప్రభుత్వ ఉద్యోగి బలి అయ్యాడు.

## స్వదేశీ పరిజ్ఞానంతో శ్వాసకోశ వ్యాధులకు ఔషధం తయారీ

### కొత్త యాంటీ బయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' అభివృద్ధి

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ప్రయోగాల ఫలితాలను ఖిన్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌ఖిలో ప్రచురించారని, వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు.

## మొజాంబిక్ తీరంలో పడవ బోల్తా ముగ్గురు భారతీయులు మృతి



**మపుటో, అక్టోబరు 18:** మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. అసలేం జరిగిందంటే సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



## ఉక్రెయిన్ అధ్యక్షుడితో అమెరికా అధ్యక్షుడి భేటీ!


### అందంగా ఉన్నారంటూ జెలెన్‌స్కీకి ట్రంప్ కితాబు

**వాషింగ్టన్, అక్టోబరు 18:** గాజాపై హమాస్ ఇజ్రాయెల్‌లమధ్య ఒప్పందం పూర్తిచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై పూర్తిగా దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. తోమహాక్ క్షిపణులు, ఇతర ఆయుధాల కోసం జెలెన్‌స్కీ అమెరికా చేరుకున్నారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. క్యాబినెట్ రూమ్‌లో జరిగిన లంచ్ మీటింగ్‌కి జెలెన్‌స్కీ స్టైలిష్ షూట్ ధరించి వచ్చారు. ఆ సూట్ అధ్యక్షుడి దృష్టిని ఆకర్షించింది. జాకెట్ నిజానికి చాలా స్టైలిష్‌గా ఉంది. ఇందులో మీరు చాలా అందంగా కనిపిసున్నారు అంటూ అధ్యక్షుడు కితాబిచ్చారు. అక్కడితో ఆగకుండా అవును, చాలా అందంగా అంటూనే ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## సంక్షిప్తంగా..

### విమానం గాలిలో ఉండగా లగేజీలో మంటలు

**బీజింగ్, అక్టోబరు 18:** విమానం గాల్లో ఉన్న సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో మంటలు చెలరేగిన ఘటన చైనాలో చోటుచేసుకుంది. లగేజీలోని బ్యాటరీ పేలడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విమానంలో పొగ చేరడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎయిర్ చైనా విమానయాన సంస్థకు చెందిన విమానం శనివారం తూర్పు చైనాలోని హాంగ్‌జౌ నుంచి కొరియాలోని సియోల్ సమీపంలోని ఇంచియాన్‌కు బయల్దేరింది.



విమానం గాలిలోకి లేచిన కొంత సేపటికే ఓ ప్రయాణికుడి లగేజీలోని లిథియం బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నాయి. మంటలు ఓవర్‌హెడ్ బిన్ నుంచి బయటకు రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

### సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి రూ.20 వేలు జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవెన్యూ డిపార్టమెంట్‌లో అదనపు కమిషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమిషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

### శబరిమలై ఆలయ ప్రధాన పూజారిగా ఇడి ప్రసాద్



**పతనంతిట్ట, అక్టోబరు 18:** కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాలకుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాండలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.

### మంటల్లో చిక్కుకున్న గరీబ్‌రథ్‌కోచ్



ఫతేఘర్‌సాహిబ్, అక్టోబరు 18: అమృత్‌సర్ సహర్సా గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి హటాత్తుగా మంటలు అలుముకున్నాయి. సమీపంలోని సిర్‌హింద్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఈ మంటలు ఉన్న బోగీ దగ్ధం అవుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రైల్వేబోర్డు వివరాలప్రకారం ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు రైల్వేబోర్డు ప్రకటన విడుదలచేసింది. ఉదయం 7.30 గంటలకు మంటలు అలుముకున్నాయి. అమృత్‌సర్‌నుంచి వస్తున్న ఈ రైలు సిర్‌హింద్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. జిఆర్‌పి పోలీసులు మాత్రం ఒక ఎసి కోచ్‌నుంచి పొగరావడాన్ని గమనించామని చెప్పారు ప్రయాణీకుడు ఒకరు అలారమ్ చైన్ లాగారు. దీనితో ప్యాసింజర్లు అందరూ సురక్షితంగా కోచ్‌నుంచి బయటపడ్డారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వేలాది మంది రైతులతో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ..

## స్వయంగా బైక్ నడిపిన మంత్రులు అచ్చెంనాయుడు, రామానాయుడు.

**పాలకొల్లు ప్రభాతవార్త :** పాలకొల్లులో శనివారం జరిగిన పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార సందర్భంగా వేలాది మంది రైతులు, టిడిపి, జనసేన,బిజెపి శ్రేణులు కలిసి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెం నాయుడు, డాక్టర్ నిమ్మల రామానాయుడులు స్వయంగా బైక్ నడుపుతూ అందరిలో ఉత్సాహాన్ని నింపారు. పాలకొల్లు పట్టణం అంతా సందడి వాతావరణం తో కొలాహలంగా మారింది. ముందుగా మంత్రి రామానాయుడు కార్యాలయం నకు మంత్రి అచ్చం నాయుడు రాగా మంత్రి రామానాయుడు స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందించారు. అక్కడినుంచి ర్యాలీ బయలుదేరి పూలపల్లి సెంటర్, రైల్వే గేట్ సెంటర్, లాకుల ప్రాంతం, కెనాల్ రోడ్డు, గాంధీ బొమ్మల సెంటర్, బస్టాండ్ రోడ్డు, తాసిల్దార్ కార్యాలయం రోడ్డు గుండా ఏఎంసి మార్కెట్ యార్డ్ సభాస్థలికి చేరుకుంది. అక్కడ మంత్రులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూలపల్లి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ బొమ్మల సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, వైస్ చైర్మన్ దాసరి రత్నం రాజు, డైరెక్టర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ లు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఉన్నమట్ల కబర్ధి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్ , గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి



శెట్టి పెద్దిరాజు, పెనుమత్స సత్యనారాయణ రాజు, పీతల శ్రీనివాస్ , తులా రామలింగేశ్వరరావు, యర్రంశెట్టి పద్మారావు, మీసాల రాము తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వశిష్ట నదిలో భారీ బోట్ ర్యాలీ

## - పేద మధ్యతరగతి వర్గాల వారికి జిఎస్‌టి తగ్గింపుతో లక్షలాది రూపాయలు ఆదా మంత్రులు శ్రీనివాసవర్మ, సుభాష్.











**ప్రభాతవార్త , నరసాపురం :** కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం జిఎస్టీపై తీసుకున్న నిర్ణయం ద్వారా పేద మధ్యతరగతి వారికి దినవారి ఖర్చులు,గృహ నిర్మాణం,భీమా సదుపాయం తదితర అవసరాల్లో సాలీనా లక్షలాది రూపాయలు తగ్గింపు లభించినదని కేంద్ర పరిశ్రమలు శాఖా మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. శనివారం సాయంత్రం నరసాపురం స్థానిక వశిష్ట నదిలో వలందర రేవు వద్ద జరిగిన బోట్ ర్యాలీ కార్యాక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడారు. రాజుల్లంక వరకు జరిపిన బోట్ ర్యాలీలో తొలుత మంత్రి మాట్లాడారు. ఉదయం కాఫీ,టీ,మిల్క్ ఫౌడర్ల నుంచి భీమా చెల్లింపుల వరకు పలు వ్యవసాయ పరికరాలపైన మత్సకారులకు పడవల తయారీ,వలలు,ఆక్వాఫీడ్ ఉత్పత్తులపైన జిఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. 12 , 28 శాతం జిఎస్టిలను పూర్తిగా తొలగించడం వల్ల ప్రధానంగా ఎలక్ట్రానిక్ రంగంలో గృహనిర్మాణం రంగంలో, సిమెంట్ పైన పెద్ద ఎత్తుల లబ్ధి చేకూరిందన్నారు. దేశ ప్రధాని మోడి ఆగష్టు 15వ తేదిన చేసిన ప్రకటన మేరకు ప్రజలకు గొప్ప కానుక అందించారన్నారు. మందులు , నిత్యవసర సరుకులపై భారీగా జిఎస్టీ శాతం తగ్గించడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అటు దేశంలోను , రాష్ట్రంలోను కూడా అనేక సంస్కరణలు తేవడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలుచేయడమే కాకుండా డిఎస్సి ద్వారా ఉద్యోగ నియామకాలు పూర్తి చేసారని,విశాఖలో ప్రతీష్టాకరమైన గూగుల్ వ్యవస్థను తేవడం ద్వారా ప్రపంచంలో ఏపీని ముందుకు తేవడం జరిగిందన్నారు. మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేయడానికి మత్స్యకారుల జీవితంలో మరిన్ని వెలుగులు తేవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చేస్తుంటే ఏ కారణం దొరకకపోవడంతో వైసిపీ నేతలు అడ్డగోలుగా వెళ్ళుతున్నారని వారి ఎత్తులు మాత్రం పారడంలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యాక్రమం మత్స్యకారుల సహాకారంతో వందలాది పడవలతో ప్రజలలో మరింత అవగాహన తెచ్చేందుకు ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. జిఎస్టీ తగ్గింపు ద్వారా ఎన్నో ప్రయోజనాలను ప్రజలు అందుకున్నారని నెలవారి ఖర్చులు వేలాది రూపాయలను లబ్ధి పొందరన్నారు.ప్రపంచంలో అనేక దేశాలు ఆర్ధిక క్షీణతతో ప్రజలకు కనీసం అవసరాలను తీర్చలేని స్థితిలో ఉన్నాయని భారత్‌లో మాత్రం సమర్ధుడైన ప్రధాని వల్ల 140 కోట్ల మంది ప్రజలు నిండుగా హుందాగా జీవిస్తున్నారన్నారు. ఏపీలో చంద్రబాబు కృషిఫలంగా అన్నీ రంగాలు కూడా ముందుకు దూసుకుపోతున్నాయన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర మత్స్య సహాకార సంఘం ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, చాగంటి మురళీకృష్ణ , మైలా వసంతరావు, దాసిరాజు, నారిన తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు,టిడిపి జనసేన ,బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యాక్రమం వలందరరేవుల ఏర్పాటుతో చిట్టడివిగా మారిన ఏటుగట్టు ప్రాంతం ఈ పుణ్యమని బాగుపడింది. దీనితో నాయకర్ కృషిని ప్రజలు అభినందించారు. వందలాది పడవలు,జెండాలతో రివ్వురివ్వున గోదావరిలో తిరగడంతో ప్రజలు ఉల్లాసభరితమయ్యారు.



# జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పధకాలపై అవగాహన సదస్సు

**భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త :** "ఇంట్లో పనిచేసే మహిళలు కూడా అసంఘటిత కార్మికులేనని, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అసంఘటిత కార్మికుల హక్కుల పరిరక్షణకు 2015లో చట్టం రూపకల్పన చేసిందని, వారి హక్కులకు భంగం కలిగితే, వారి సమస్యలు విని సంబంధిత అధికారుల ద్వారా వారి సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవా సంస్థలు వారికి అండగా వుంటాయని, అవసరమైతే వారి తరఫున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని" 3వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న మండల న్యాయ



7వ పేజీలో

# సబ్ జైలు తనిఖీ

**నర్సాపురం ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికారా సంస్థ కార్యదర్శి కె . రత్న ప్రసాద్ ఈ రోజు నర్సాపురం ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ముద్దాయిలకు కేసు తదుపరి వాయిదా తేదీలు తెలుస్తున్నదీ లేనిదీ , అనారోగ్యంగా ఉన్నవారికి వైద్య సదుపాయం కల్పిస్తునారా లేదా అని ఆరా తీశారు. . ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ విధి విధానాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు పరిశీలించారు. జైలు శిక్ష పొందుతున్న వారు, ఆర్థిక స్తోమత లేనివారు అప్పీల్ చేసుకొనుటకు ఉచిత న్యాయ సహాయాన్ని



సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వరరావు, శిరీష, పి.ఎల్.వి బి.శ్యామ్ కుమార్ రాజీ పాల్గొన్నారు.

# దీపావళి సందడి మధ్య అవగాహన వెలుగు

## భాష్యంలో ప్రత్యేక పండుగ వేడుకలు

**పెనుగొండ, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ముందస్తుగా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం దీపాల వెలుగులతో, రంగవల్లుల అలంకరణతో, పుష్పాల సుగంధంతో పండుగ వాతావరణంగా మారింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి భక్తిశ్రద్ధలతో దీపలక్ష్మి పూజ నిర్వహించారు. పుష్పాలతో, ఆకులతో, రంగులతో వేసిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రకరకాల దీపాలతో అలంకరించిన పాఠశాల, విద్యార్థుల ఆనందంతో నిండిపోయింది. ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. అప్పారావు మాట్లాడుతూ, దీపావళి పండుగ చెడుపై మంచి విజయానికి సంకేతం. టపాసులు కాల్చడం ద్వారా వాతావరణంలో ఉండే బ్యాక్టీరియా తొలగించేవారు. కానీ ఈనాడు అధిక కెమికల్స్ వాడటం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతోంది. అందుకే మితంగా టపాసులు కాల్చాలి, ధ్వని కాలుష్యాన్ని నివారించాలి" అని సూచించారు.వాతావరణాన్ని



దృష్టిలో పెట్టుకొని పండుగను ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుతూ విద్యార్థులకు మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇన్చార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణాకు తరలి వెళ్తున్న ఇసుక లారీ సీజ్

**చాట్రాయి, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ఆంధ్ర నుండి తెలంగాణకు తరలి వెళ్తున్న ఇసుక లారీని చాట్రాయి మండలంలోని కృష్ణారావు పాలెం బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు రెవెన్యూ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. ఆంధ్రా నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని సమాచారం తెలియటంతో రెవెన్యూ కార్యదర్శి శోభన్ బాబు, చాట్రాయి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రామకృష్ణ నిఘా పెట్టగా లారీని పట్టుకున్నారు. ఇసుక లారీని చాట్రాయి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ చెప్పారు.



# వివేకానంద పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు

**పెనుమంట్ర, అక్టోబర్-18, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాలలో విద్యార్థులు ముందస్తుగా దీపావళి సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్ జి. రామారెడ్డి మాట్లాడుతూ, దీపావళి పర్వదినం చీకటిపై వెలుగుకు, అజ్ఞానంపై జ్ఞానానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ పండుగలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వ భావాలు వెలుగులు నింపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గణపవరం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమం

**అత్తిలి/ గణవవరం- అక్టోబర్ 18 ( ప్రభాత వార్త):** గణపవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సిబ్బంది చేత స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. గాలి కాలుష్యము తగ్గించి, గాలి నాణ్యత పై అవగాహన కల్పించారు. ప్రతి వారంలో ఒకరోజు వాహనరహిత దినం గా సైక్లింగ్,నడకల ప్రోత్సాహం, చెట్ల నాటడం సమరక్షణ సోలార్ బయోగ్యాస్ వంటి పునర్తాత్మక దశ శక్తి వినియోగము పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే పద్ధతులు అమలు, పంట అవశేషాల దహనం నిర్వహణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ.

**అత్తిలి –అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ):** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ తణుకు డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్, తణుకు మున్సిపల్ కమిషనర్ టీ.రాంకుమార్ ఆధ్వర్యంలో సంయుక్తంగా తణుకు బస్ స్టాండ్ నుండి మున్సిపల్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. సోలార్ ఎనర్జీ వాడి కాలుష్యం తగ్గించాలని, ప్రజా రవాణా వాహనాల్లోని ప్రయాణించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, మొక్కలను. నాటా లని నినాదాలు ఇచ్చారు. ఉ



ద్యోగులు సూపర్వైజర్స్ ఔట్సోర్సింగ్ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

## పైన సెంట్రింగ్.. కింద తరగతులు
## ఓ ప్రైవేట్ స్కూల్ నిర్వాకం
## పట్టించుకోని విద్యాశాఖాధికారులు

**తణుకు, అక్టోబర్ ( ప్రభాత వార్త) :** ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థులు ఒక ప్రక్క తరగతి గదుల్లో చదువుతూ ఉండగా ఆ తరగతి గదుల ఉపరితలంపై నూతనంగా కట్టడాలు నిర్మిస్తున్న ఘటన తణుకులో వెలుగు చూసింది. ఈ మేరకు మండల స్థాయి విద్యా సంఘాల నాయకుల హెచ్చరికలను ఆ పాఠశాలతో పాటు స్థానిక విద్యాశాఖాధికారులు కూడా బేఖాతరు చేసిన విషయం పలువురిని విస్మయం చెందేలా ఉంది. తణుకులోని కొమరవరం రోడ్డులో ఉన్న ఓ ఇంటర్నేషనల్ స్కూల్ నాలుగవ అంతస్థు నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణం జరుగుతూ ఉండగానే




క్రింది అంతస్తుల గదుల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక విద్యా సంఘాలు వారితో మాట్లాడి పనులను నిలిపివేయాల్సిందిగా కోరడానికి ప్రయత్నించగా పాఠశాల యాజమాన్యం అందుబాటులోకి రాలేదు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక డివైఈవో కి ఫోన్ ద్వారా తెలియజేయగా తాను ఇతర పనులతో బిజీగా ఉన్నానని త్వరలో పాఠశాలను దర్శించి పనులను ఆపి వేయాల్సిందిగా నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఈమేరకు శనివారం పలువురు విద్య సంఘాల నాయకులు స్కూలు నాలుగవ అంతస్తుకి అనుమతి లేదని పనిదినాల్లో నిర్మాణాలు చేపట్టకూడదని నినాదాలు చేస్తూ పాఠశాల గేటు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పిల్లల ప్రాణాల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారికి వినతిపత్రం అందజేశారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

## - ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన శనివారం ప్రారంభించగా, వివిధ వైద్య విభాగాలను మాజీ ఎమ్మెల్యే డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి), ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, భాజాపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ), మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం అధునాతన వసతులతో కూడిన గౌతమి మల్టీ స్పెషాలిటీ నిర్మించటం అభినందనీయమని కొనియాడారు. వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని వివరించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఎన్.వి.రామకృష్ణ, డాక్టర్ యర్రా మాధురి, ఎస్ గౌతమి శ్రీనివాస్, కవల సత్యనారాయణ, జి.శ్రీనివాస్, డాక్టర్ తాడేపల్లి వంశీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. తాడేపల్లిగూడెంలో ఎక్కడ లేని విధంగా అదునాతన సాంకేతిక పరికరాలతో ఆపరేషన్లు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. మొదటి మూడు నెలలు ఓపి ఉచితంగా చూడటంతో పాటు మందులు, టెస్టులకు సంబంధించిన వాటిలో బాధితులకు రాయితీలు కల్పిస్తామని చెప్పారు. గైనకాలజీ, అధునాతన టెక్నాలజీతో కొట్టిన లాప్రోస్కోపీ వంటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్,వైద్య సిబ్బంది ఉన్నారని, వారు ఎంతటి కష్టతరమైన కేసులను ఎల్లవేళలా చూస్తారని తెలిపారు. ఈ ఆసుపత్రి ద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందిస్తున్నామని చెప్పారు. చిన్నపిల్లల డాక్టర్ తోపాటు గుండెకు సంబంధించిన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. వెంటిలెటర్లు, ఆక్సిజన్ కు



సంబంధించిన అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. ముందుగా అతిథులను ఆసుపత్రి వైద్యులు శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరావు, దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి, కిలపర్తి వెంకట్రావు, ఆకాశపు, స్వామి ఆకాశపు శ్రీనివాస్, పోతుల అన్నవరం, గంధం సతీష్, దువ్వాడ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ నందు స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం

మొగల్తూరు అక్టోబర్ 18 (ప్రభాతవార్త) మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి చెరుకూరి థియేటర్ సమీపంలో ఉన్న లక్ష్మీ హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ నందు శనివారం మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ని ప్రజలు తమ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత గా ఉంచుకుని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గ్రామాలలో ప్రజలు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా పరిశుభ్రతగా పరిసరాలు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్,



డిప్యూటీ తాసిల్దార్ సుగుణ సంధ్య, హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతం వశిష్ట గోదావరి ఘాట్ వద్ద అధ్వాన పరిస్థితులు





పెనుగొండ అక్టోబర్ 18 (ప్రభాతవార్త): పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంవశిష్ట గోదావరి పుష్కర ఘాట్ వద్ద పరిస్థితులు తీవ్రంగా దిగజారాయి. రెండు రోజుల్లో పవిత్ర కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో, భక్తులు గోదావరిలో స్నానాలు చేయడానికి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వరదల ధాటికి ఘాట్ ప్రాంతం పూర్తిగా మురికిగా మారింది. వండ్రుమట్టి మేటవేసి,స్నానఘట్టం అసౌకర్యంగా మారింది. కార్తీక మాసం అంటే భక్తుల కోసం అత్యంత పవిత్రమైన కాలం. గోదావరిలో స్నానం చేసి దీపాలు వదలడం, పుణ్యకార్యాలు చేయడం, పితృ తర్పణాలు నిర్వహించడంవంటి భక్తుల జీవితంలో విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతులు. కానీ వశిష్ట ఘాట్ వద్ద పరిస్థితులు చూస్తే, ఆ ఆశలు మట్టిలో కలుస్తున్నాయనే భావన కలుగుతోంది.ఇలా ఉంటే కార్తీక మాసంలో గోదావరిలో స్నానం చేయడం ఎలా సాధ్యం దీపాలు వదలాలంటే ఘాట్ శుభ్రంగా ఉండాలి. అధికారులే స్పందించాలి ఓ భక్తుడి వేదన. ఘాట్ వద్ద పేరుకుపోయిన వండ్రుమట్టి, చెత్త కారణంగా భక్తులు జారి పడే ప్రమాదం ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఘాట్ వద్ద స్నానం చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాదు భద్రతా లోపం కూడా. భక్తులు సంబంధిత అధికారులను తక్షణమే స్పందించి ఘాట్‌ను శుభ్రపరచాలని కోరుతున్నారు.ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే, కార్తీక మాసం పుణ్యకాలం భక్తులకు దూరమవుతుంది అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.కార్తీక మాసం రోజుల్లో వేలాది మంది భక్తులు గోదావరిలో స్నానాలు చేసి, దీపాలు వదలడం, పూజలు చేయడం, పితృ తర్పణాలు నిర్వహించడం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు. అలాంటి సమయంలో ఘాట్ శుభ్రత లేకపోవడం వల్ల ఆధ్యాత్మికతకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

## బాలికల హక్కులపై విద్యార్థినుల చైతన్య రేఖలు

### అక్షరాల పోటీ – బాలికల భవితకు బలమైన అడుగు

పెనుగొండ అక్టోబర్ 18 (ప్రభాత వార్త) :అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక ఎస్.కె.వి.ఆర్ బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్.హెచ్. హైస్కూల్ మరియు ఎస్.కె.వి.ఆర్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలల హక్కులు, చట్టాలు, మరియు బాల్య వివాహాలు జరగడానికి కారణాలు, వాటిని నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలు అనే అంశాలపై రచన పోటీ నిర్వహించబడింది. విద్యార్థినులు తమ ఆలోచనలను, భావాలను, సామాజిక అవగాహనను చక్కగా వ్యక్తపరిచారు. బాలికల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలను స్పష్టంగా వివరించారు. పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేయడం ద్వారా వారి ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించారు. ఈ పోటీ విద్యార్థినుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. పద్మావతి, ఐసిడిఎస్ పర్యవేక్షకులు,జి. సుజాత, ఎం. రూతు కుమారి, మహిళా పోలీస్ సిబ్బంది, జి. శ్రీదేవి, రమ్య, టీ. జోషి ప్రవీణ, మరియు అంగన్వాడీ కార్యకర్తలు హాజరై, బాలికలతో చర్చలు జరిపారు. వారు బాల్య వివాహాల దుష్పరిణామాలు, బాలల హక్కుల ప్రాముఖ్యత, మరియు విద్యా అవసరాలపై చక్కటి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యం, మరియు హక్కులపై అవగాహన పెరిగింది. బాలికలు తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ముందడుగు వేసేలా ప్రేరణ పొందారు.

## వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.

అత్తిలి - అక్టోబర్ 18( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోని వరాల వేంకటేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకుడు వాడపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , అష్టదళ పాదపద్మసేవ,విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు తో అన్నదానం జరిపారు.అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.



## ధన్వంతరే జయంతి

.అత్తిలి –అక్టోబర్ 18 (ప్రభాత వార్త) :అత్తిలి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతిని నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు పసుమర్తి సీతారాము, ఉపాధ్యక్షుడు కొండవీటి సూర్యారావు, కార్యదర్శి వనపర్తి వెంకటేష్, కోశాధికారి పోలవరపు కుమార్,సంయుక్త కార్యదర్శి చీపురుపల్లి సాయి, అయినపర్తి యేసు రాజు, ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.వాడపల్లి సూర్య తేజ పూజా కార్యక్రమం నిర్వహించారు.

## గణపవరంలో సైకిల్ ర్యాలీ

అత్తిలి/ గణపవరం– అక్టోబర్ 18 ( ప్రభాతవార్త): స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లో భాగంగా కాలుష్య రహిత వాహన వినియోగం పెంచాలని కోరుతూ విద్యార్థులుతో సైకిల్ ర్యాలీ మండలస్థాయిలో గణపవరం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడుతోట శ్రీను , సర్పంచ్ తో ఎంపీడీఓ ఆర్ బేబీ శ్రీలక్ష్మి , మండల విద్యాధికారి గొర్రెల బాలయ్య, , బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని గంటా వీరవేణి,ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు




## మావుళ్ళమ్మ ఆలయంలో కుభేర, ధన్వతరిపూజ


భీమవరం అక్టోబర్ 18 ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో ధనత్రయోదశి పురస్కరించుకొని.. శ్రీ మహాలక్ష్మి కుబేర ధనపూజ, వైద్యానికి ఆధ్యునిగా శ్రీ మహా విష్ణు అవతారం గా భావించే శ్రీ ధన్వంతరి పూజ ని దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో వైదిక సిబ్బంది విశేషం గా నిర్వహించారు.. ఈ సందర్భంగా గత మూడురోజులుగా జిల్లా ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఏ. శ్రీరామ్ నేత్రుత్వంలో ఆయుష్ సిబ్బంది సహకారం తో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఉహించిన దాని కంటే. విశేష.. స్పందన వచ్చింది అని.. వందలాది మంది.. ప్రజలు ఈ సౌకర్యం ఉపయోగించుకున్నారు.

## అంధత్వ నివారణ లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

### ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం లక్ష్యం

### తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**తణుకు, అక్టోబర్ 18 ( ప్రభాత వార్త) :** కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించవచ్చని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఇందుకోసం తణుకు నియోజకవర్గంలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి తద్వారా అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం తణుకు వేల్పూరు రోడ్డులోని వీకే ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరికి అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తణుకు నియోజకవర్గంలో అంధత్వ నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, దేశప్రధాని నరేంద్రమోదీ, మంత్రి నారా లోకేష్ సంయక్తంగా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షలు బీమా సదుపాకం కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అంధత్వ నివారణకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కంటి చూపు సమస్యలు లేకుండా ముందుగానే పరీక్షలు చేసి అంధత్వాన్ని నివారించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని



తెలిపారు. భవిష్యత్తులో కంటి చూపు సమస్యలు లేకుండా ఉండేందుకు ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడ జరుగుతోందని చెప్పారు. అనంతరం అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా నిడదవోలు రాజరాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ ఆసుపత్రి, అలంపురం వెంకటరమణ ట్రస్టుతోపాటు ఏలూరు నుంచి వచ్చిన వైద్యులు వీణా, మహాలక్ష్మి, స్మృతి, రేఖాకీర్తి, సౌజన్య, చందన ప్రియాంక, రషీద్, హుస్సేన్, ఆదిత్యరెడ్డి, లక్ష్మి సరోజు, ఝాన్సీరాణి, ఇతర వైద్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత దుస్తులు వినియోగించి చేనేత రంగాన్ని కాపాడుకోవాలి.

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం అక్టోబర్ 18ప్రభాతవార్త :** అంతరించి పోతున్న హస్త కళలకు, చేనేత ఉత్పత్తుల పునర్జీవానికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశమందిరం నందు చేనేత, జౌళి శాఖ, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో చేనేత నేతదారులకు చేనేత నైపుణ్య కార్మికుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చేనేత రంగంలో వేలాది చేనేత కార్మికులు చేనేత వస్త్రాల తయారీలో జీవనోపాధి కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికులు వివిధ కళాత్మక దుస్తులను తయారు చేయడం జరుగుతుందన్నారు. చేనేత శారీరక శ్రమతో కూడుకున్న పని అన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు ప్రతినెల పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా చేనేత రంగాన్ని ఆదుకోవచ్చన్నారు. జిల్లాలోని చేనేత పురుష, మహిళ మగ్గందారులను రెండు, మూడు నెలలుగా క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ బృందం పరిశీలించడం జరిగిందన్నారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఎపి సంస్థ సెక్రటరీ ఎన్.రంజనా మాట్లాడుతూ అంతరించిపోతున్న హస్త కళలు, చేనేత పరిశ్రమను ముందుకు నడిపించడానికి పది సంవత్సరాలకు మా సంస్థ ద్వారా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికుల ఉన్నారని వారి చేనేత కళ నైపుణ్యాన్ని స్వయంగా చూడడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేనేత జౌళి శాఖ కమిషనర్ గా పనిచేసిన సమయంలో చేనేత




రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు . ఆదరణ కోల్పోతున్న చేనేత రంగాన్ని, చేనేత కార్మికులను ఆదుకునేందుకు కౌన్సిల్ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా చేనేత రంగంలో తమ కళ నైపుణ్యంతో చేనేత ఉత్పత్తులు చేస్తున్న చింతపర్రు గ్రామానికి చెందిన వీర గణపతి, వాసా భ్రమరాంబ, కె.వీర నరసన్న లకు 25 వేల రూపాయల నగదు బహుమతులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందించి వారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా చింతపర్రు, బగ్గేశ్వరం, రాయకుదురు, పాలకొల్లు, రామచంద్రపురం, దగ్గులూరు, భీమవరం, ఆచంట వేమవరం గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను చేనేత కండువాతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఎ.అప్పారావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, క్రాఫ్ట్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బి.సుజాత, కౌన్సిల్ సభ్యులు పి.సునీత, డి.అవంతి, ఎస్.ప్రమీల రాణి, పి.సౌభాగ్య, సిహెచ్ లీల, వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవస్థానంలో భక్తి ఘనత

### వేలంపాటలు ఘనవిజయం

పెనుగొండ, అక్టోబర్ 18( ప్రభాత వార్త ): శ్రీ నగరేశ్వర మహిషాసురమర్దిని – శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక వేలంపాటి కార్యక్రమం ఈ ఏడాది కూడా భక్తి శ్రద్ధలతో, ఘనంగా, వైభవోపేతంగా జరిగింది. భక్తులు తమ సేవా భావాన్ని, అమ్మవారి పట్ల అంకితభావాన్ని వేలంపాటల ద్వారా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మూడు ప్రధాన సేవల కోసం వేలంపాటలు నిర్వహించబడ్డాయి అమ్మవారి ఆలయంలో ఒక సంవత్సరం పాటు చీరల సమర్పణ హక్కును పొందేందుకు నిర్వహించిన వేలంపాటలో, శమీశ్వర గూడెం గ్రామానికి చెందిన ఇదురపల్లి శ్రీరామరాజు అత్యధికంగా 5,71,000/- వేలం పాట పాడి, ఆ హక్కును పొందారు. ఇది అమ్మవారి పట్ల ఆయనకు ఉన్న భక్తి, సేవా తపనకు నిదర్శనం. అలాగే, ఆలయంలో ఒక సంవత్సరం సగం కొబ్బరి చిప్పల పోగుచేసుకునే హక్కును పొందేందుకు నిర్వహించిన వేలంపాటలో, ఇదే భక్తుడు ఇదురపల్లి శ్రీరామరాజు 1,78,500/- కు వేలం పాట పాడారు. ఇది ఆయన సేవా విస్తృతిని మరింతగా తెలియజేస్తుంది.అమ్మవారి ఆలయానికి సంబంధించిన ప్రచార, ప్రచురణ హక్కును పొందేందుకు నిర్వహించిన వేలంపాటలో,



అన్నవరం గ్రామానికి చెందిన గింజ బాబ్జీ 87,000/- కు వేలం పాట పాడి, ఆ హక్కును పొందారు. ఆలయ విశేషాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన పాత్ర కీలకంగా నిలవనుంది.ఈ మూడు వేలంపాటలు ఆలయ భక్తుల అంకితభావాన్ని, గ్రామీణ భక్తి సంప్రదాయాన్ని, మరియు అమ్మవారి పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని ప్రతిబింబించాయి. దేవస్థానంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తుల ఆదరణతో, గ్రామస్థుల ఉత్సాహంతో, మరియు నిర్వాహకుల నిబద్ధతతో విజయవంతంగా ముగిసింది.

## పెండింగ్ లో ఉన్న ఇల్లు తక్షణమే పూర్తి చేయాలి

### - తెదేపా నేత నక్కా రాము

చాట్రాయి, అక్టోబరు 18, ప్రభాతవార్త : కాలనీ ఇల్లు వివిధ దశలలో నిలిచిపోయిన ఉన్న ఇల్లు అన్ని డిసెంబరు లోగా పూర్తి చేయాలని లేని పక్షంలో ఇల్లు రద్దు అవుతాయని చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నక్కా రాము అన్నారు. గృహ నిర్మాణ శాఖ తరపున శనివారం అవగాహన సదస్సు చనుబండ, కృష్ణారావు పాలెం, నరసింహారావు పాలెం సచివాలయాల వద్ద లబ్ధిదారులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాము మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గృహాలు ఈ డిసెంబర్ లోపు పూర్తి చేసుకోవాలని లేని పక్షంలో అవి రద్దవుతాయని స్పష్టం చేశారు.ఈ రాష్ట్రంలో 2014 –19 వరకు ఉన్న పెండింగ్ బిల్లులు మంత్రి పార్థసారథి మంజూరు చేశారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అని చెప్పారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేసి మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుర్రి శ్రీకర్, జనసేన నాయకులు విషంపల్లి రాజా, బొట్టు దుర్గారావు, గత్తం రాజు, తిరుపతయ్య తదితర టిడిపి కార్యకర్తలు కాలనీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

మొగల్తూరు అక్టోబర్ 18 ( ప్రభాతవార్త) నాటిన మొక్కలు పరిరక్షణ గా ప్రతి ఒక్కరూ చూడాలని ముత్యాలపల్లి గ్రామ సర్పంచ్ అడ్డాల సూరిబాబు అన్నారు. శనివారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మొగల్తూరు ఇన్చార్జి ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. గ్రామంలో నాటిన మొక్కలు పెరుగుదల కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. ముత్యాలపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అనంతరం హైస్కూలు విద్యార్థిని విద్యార్థులచే సైకిల్ ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించి గ్రామస్తులను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపల్లి



గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం వి సత్యనారాయణ, ముత్యాలపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పెనుమత్స రామరాజు, సచివాలయ ఉద్యోగులు మహిళా పోలీసులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: గాయత్రి బ్రాహ్మణ పురోహిత కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాసును తమ క్యాంపు కార్యాలయంలో శనివారం శ్రీ గాయత్రి బ్రాహ్మణ పురోహిత సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ కు బ్రాహ్మణ పురోహిత నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణాని కి తన వంతుగా సొంత నిధులు లక్ష వెయ్యి నూట పదహారులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మరల విశ్వనాథ్ శర్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం



కార్పొరేషన్ సభ్యు వీసు కృష్ణమోహన్, సోమాసి సూర్యనారాయణ శర్మ, ప్రయోగ కిషోర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తి ని అరెస్టు చేయాలి.



అత్తిలి అక్టోబర్ 18 (ప్రభాతవార్త ) : సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి వి ఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల శాఖ అధ్యక్షుడు గెడ్డం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పైడియ్య, మెరిపే సత్యనారాయణ, నేకూరి రవికుమార్, కండవల్లి రవికుమార్, రాజేష్, పృధ్వి, సునీత, ఆంజనేయులు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రా: సిద్ధాంతంలో పర్యావరణ మేల్కొలుపు

పెనుగొండ, అక్టోబర్ 18 (ప్రభాత వార్త): స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం అనే నినాదంతో శనివారం సిద్ధాంతం గ్రామంలో అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామస్థాయి నాయకత్వం ముందుకొచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సీహెచ్ గనిరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. కాలుష్య నియంత్రణకు కృషి చేయాలి. ఈ ర్యాలీ ద్వారా గ్రామస్థాయిలో చైతన్యం కల్పించడమే మా లక్ష్యం అని తెలిపారు. ర్యాలీలో గ్రామ కార్యదర్శి కిషోర్ బాబు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, స్థానిక యువత, విద్యార్థులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో నినాదాలతో నడిచిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. మొక్కలు నాటాలి ప్లాస్టిక్ తగ్గించాలి ర్యాలీలో "పచ్చదనం మన ప్రాణం,ప్లాస్టిక్‌కు బై బై", స్వచ్ఛ గాలి ఆరోగ్య జీవితం వంటి నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, స్థానికంగా కాగితపు సంచులు, బ్యాగులు ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. గ్రామస్థాయి చైతన్యానికి ఆదర్శంగా ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో పర్యావరణంపై చైతన్యం పెరిగింది. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి, స్వచ్ఛత, పచ్చదనం పట్ల ఆసక్తి చూపించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు మార్గదర్శకంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్థాపనకు నడుంబిగించండి

### - డి ఎల్ డి ఓ వెంకటరత్నం

చాట్రాయి, అక్టోబరు 18, ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్ర స్థాపన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని డి ఎల్ డి ఓ వెంకటరత్నం అన్నారు. మండలంలోని జనార్ధనవరం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీనికి గ్రామ ప్రజల సహకారం కూడా అవసరం అని ఆయన తెలియజేశారు. అనంతరం పారిశుధ్యం పై ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, గ్రామ టిడిపి అధ్యక్షుడు మాదాసు చిన్న పుల్లయ్య మండల తెలుగు మహిళ నాయకురాలు మాదాసు చంద్రకళ, గ్రామ పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు, డి ఎల్ హెచ్, ఏఎన్ఎం లు,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

### - ఎంఈఓ శ్రీనివాస్

చాట్రాయి, అక్టోబరు 18, ప్రభాతవార్త : విద్యార్థులకు చిన్నతనం నుండే నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయి వికాస్ పబ్లిక్ స్కూల్ ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన అనంతరం పదో తరగతి విద్యార్థులతో సంభాషించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు దేశభక్తి,గురుభక్తితో పాటు తల్లిదండ్రుల పట్ల వినయ విధేయత కలిగే విధంగా ఉండాలని చెప్పారు. చిన్నతనం నుండి ఈ విధంగా మంచి లక్షణాలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆయన వివరించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ప్రయోజకులు అవుతారని ఆయన స్పష్టం చేశారు. మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అప్పుడే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన వివరించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ప్రసంగం వంటి పోటీలు నిర్వహించాలని దీనివల్ల విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందని హై స్కూల్ ప్రిన్సిపల్ కాలసాని సూర్యనారాయణ కు చెప్పారు. దీంతో స్పందించిన సూర్యనారాయణ కచ్చితంగా పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పథకాలపై

సేవా సంస్థ చైర్మన్ డా. బి లక్ష్మి నారాయణ అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు స్థానిక మండల న్యాయ సేవా సంస్థ, రెవిన్యూ, మునిసిపల్, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక, విద్య, వైద్య, దివ్యాంగులు, పోలీసు, అటవీ, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఆరోగ్య తదితర శాఖల సమన్వయంతో శనివారం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో న్యాయమూర్తి బి.లక్ష్మి నారాయణ అధ్యక్షతన న్యూ మాడ్యుల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు నిర్వహించారు.తొలుత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ "బాలల ప్రయోజనాల కొరకు న్యాయ సేవా సంస్థలు కృషి చేస్తున్నాయని, బాలల హక్కుల పరిరక్షణకు 2024లో చట్ట రూపకల్పన జరిగిందని, బాలలకు, మహిళలకు ఉచితంగా సంస్థ తరపున న్యాయ సహాయం అందజేస్తున్నామని" అన్నారు. తొలుత న్యాయమూర్తులను,ఎస్ పి అద్నాన్ నయీం అస్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాను (న్యూటన్)లను వేదికపైకి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.హనీష ఆహ్వానించారు. కార్యదర్శి జాతీయ న్యాయ సేవాధికార సంస్థ చట్టాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్ లను న్యాయమూర్తులు సందర్శించారు. ఆయా శాఖల ఉత్పత్తులను ప్రదర్శించారు. పోలీసు శాఖ హిట్ అండ్ రన్, శక్తి యాప్, విక్టిమ్ కాంపన్సేషన్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు వీల్ చైర్లు, సదరం సర్టిఫికెట్స్ పంపిణీ చేసారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేసారు. వివిధ శాఖల పెండింగు చెక్కులు పంపిణి చేసారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ఉత్పత్తులు పరిశీలించి అభినందించారు. న్యాయ సేవా సంస్థ స్టాల్ ను సందర్శించి ఉచిత న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు అందజేస్తున్న సేవల గురించి వాకబు చేసారు. 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి బి.ఎస్.ఎన్.రెడ్డి,ఆర్ డి ఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ కె.రామచంద్రా రెడ్డి, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి. భీమారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.జయసూర్య, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తెర



## 'ఎల్లమ్మ 'హీరోయిన్ ఫిక్స్.. దేవీశ్రీ ప్రసాద్‌కి జోడీగా మహానటి

టాలీవుడ్ మ్యూజిక్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు నటుడిగా మారుతున్నారు. బలగం ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కనున్న 'ఎల్లమ్మ'సినిమాలో ఆయన కథానాయకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్‌రాజునిర్మించనున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ నటించనున్నట్టు సమాచారం. దేవిశ్రీ గతంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, ఇప్పటివరకు అంగీకరించలేదు. కానీ 'ఎల్లమ్మ'కథవినగానేఆయనఒప్పుకున్నారని తెలిసింది.సంగీతాన్ని కూడా స్వయంగా దేవిశ్రీ అందించనున్న ఈ చిత్రం త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

## 'జటాధర'వందశాతం థ్రిల్ ఇస్తుంది :ఈవెంట్‌లో హీరో సుధీర్




నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్‌జటాధార నవంబర్7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది.పురాతన కాలంలో సంపదను దాచడానికి 'పిశాచ బంధనం' అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇదిఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం.భూతాలులేవని నిరూపించాలను కునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో 'ధనపిశాచ' అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒకచిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరు తాడు.ఈ అల్లకల్లోలానికి అర్థంకానిదశలో ప్రారంభమవు తుంది శివుడు, సృష్టి వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి.ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళుతిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్‌గా వుంది. రాజీవ్‌రాజ్ సంగీతం ప్రతిరీచువల్‌సీన్‌లోనూటెన్షన్, థ్రిల్‌ని పెంచింది.జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా (ఎంటర్‌టైన్‌మెంట్) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్‌ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపైబజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోహీరో సుధీర్‌బాబు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న ఓ స్త్రీ రేపు రా, లంకె బిందెలు కదలి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం.వెంకట్‌వచ్చికథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే త్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథఉంది. చాలామంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సినిమా అద్భుతంగా రావడానికి కారణమైన టీమ్ అందరికీ థాంక్యూ. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్ రోల్. సోనాక్షి మరింత పవర్‌ని యాడ్ చేశారు. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ కి ఇది ఫెంటాస్టిక్ డెబ్యూ. క్లాస్ మాస్ అందరికీ కనెక్ట్ స్క్రిప్ట్ ఇది. పక్కగా తెలుగు హిందీలో రిలీజ్ అవుతుంది. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది. ఆడియన్స్ మనీ టైం కి వాల్యూ ఇచ్చినప్పుడు ఆ సినిమా 100 బ్లాక్ బస్టర్. జటాధర కూడా 100 బ్లాక్ బస్టర్. నవంబర్ 7న ఇంట్లో ఉన్న అందరిని తీసుకెళ్లండి. ఈ సినిమా చూసి వాళ్లంతా మిమ్మల్ని పొగుడుతారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా, చాలా స్పెషల్. ఇంత అద్భుతమైన టీం తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మీ అందరి సపోర్ట్‌కు ధన్యవాదాలు. జటాధర సినిమాని తప్పకుండా థియేటర్స్ చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. సుదీర్ బాబు తో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పిరియన్స్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. డైరెక్టర్స్‌కి థాంక్యూ. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలాఆనందాన్ని ఇచ్చింది.శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మ నా ఫస్ట్ తెలుగు రిలీజ్. మళ్లీ జటాధరతో రావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఒక్కరు మీ ప్రేమ సపోర్ట్ ని అందిస్తారని కోరుకుంటు న్నాను. మహేష్ బాబు ట్రైలర్ లాంచ్ చేసి బెస్ట్ విషెస్ చెప్పారు. ఇండస్ట్రీలోకి మళ్ళీ వెల్కం చేశారు. అది మాకు చాలా స్పెషల్.నిర్మాత ఉమేష్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ మాకు చాలా స్పెషల్. ట్రైలర్ ఇక్కడలాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.ఎ. తప్పకుండా ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాము..నిర్మాత శివిన్‌నారంగ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. సుధీర్ బాబు సినిమాలంటే చాలా ఇష్టం. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి థాంక్యూ. ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది. దర్శకులు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. సినిమా ట్రైలర్‌కి మించి ఉంటుంది. కొత్తకాన్సెప్ట్‌తో వస్తున్నాం. ఇది 100గ్యారంటీ. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి నిర్మాతలకి థాంక్యూ సో మచ్. ఈ ఏడాదికి ఇది ఫెంటాస్టిక్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది .




## దీపాల వెలుగుల్లో రకుల్.. ఎంత అందంగా ఉందో!

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి

## దుమ్మురేపిన 'డ్యూడ్'
## ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ దివాళి బ్లాస్ట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

డ్యూడ్ దివాళి బ్లాస్ ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ ని ఇంత అద్భుతంగా రిసీవ్ చేసుకున్న ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ్ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగు లో అద్భుతంగా రిలీజ్ చేశారు. నన్ను యాక్సెప్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. లవ్ టుడే డ్రాగన్ సినిమాలకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు అంతకుమించిన ఆదరణ అభిమానం డ్యూడ్ సినిమాకి చూపించారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ డ్యూడ్ సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. నాకు ఇంత మంచి సినిమా ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. సాయి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు.నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా విజయం పట్ల మాకు చాలా ఆనందంగా ఉంది. మాకు మంచి దివాళి గిఫ్ట్ ఇచ్చినందుకు హీరో ప్రదీప్ గారికి, డైరెక్టర్ కీర్తి, టీం అందరికీ తథాంక్ యూ. సినిమాకి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తుంది. ప్రదీప్ గత సినిమాలతో పోల్చుకుంటే కొన్ని ఏరియాల్లో నాలుగు ఐదు రెట్లు ఎక్కువ చేస్తోంది. ఫస్ట్ డే వరల్డ్ 22 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన నెంబర్స్ వస్తున్నాయి. ఇది దివాళి బిగ్ విన్నర్. కీర్తి అద్భుతమైన కథ రాసుకొని అద్భుతంగా చేశాడు. ప్రదీప్ గారు నెక్స్ లెవెల్ కి తీసుకెళ్లారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ మాకు ఇచ్చినందుకు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ లో సినిమా చూడండి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.

## టీజర్ విడుదల చేసిన ఎన్టీఆర్.. కథానాయకుడిగా శింబు



వెట్రిమారన్ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్ థాను ఓ సినిమా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్‌అనిరుధ్ రవిచందర్‌సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రానికి తమిళంలో 'అరసన్', తెలుగులో సామ్రాజ్యం టైటిల్ ఖరారు చేశారు. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' ఎన్టీఆర్ చేతుల మీదుగా సోషల్ మీడియాలో తెలుగు ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. చిత్ర బృందానికిబెస్ట్ విషెష్ అందించారు. శింబు బెస్ట్ ఇంకా తెరపైకి రావాల్సి ఉందని, వెట్రిమారన్ కంటే వెండితెరపై అతడిని ఇంకెవరు బాగా చూపిస్తారని" ఎన్టీఆర్ పేర్కొన్నారు. ప్రోమో లేదా టీజం రెండుమూడునిమిషాల నిడివిలో ఉంటాయి. అందుకు భిన్నంగా ఐదున్నర నిమిషాల వీడియో విడుదల చేసింది 'సామ్రాజ్యం' చిత్ర బృందం.సామ్రాజ్యం ప్రోమో ప్రారంభంలో విజువల్స్ ప్రారంభం కావడానికి ముందు వచ్చే అనిరుధ్ నేపథ్య సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కోర్టు బయట తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు ఓ వ్యక్తి కథ చెబుతున్న దృశ్యంతో ప్రోమో ప్రారంభమైంది. సార్... నేను చెప్పబోయే మ్యాటర్ మొత్తం రియాలిటీ. నరికినోళ్లు, చచ్చినోళ్ళు, స్థలం,పేరు, టైం, ఊరు... మొత్తం రియాలిటీనే. కానీ మీరు అలా చూపించకండి. ఈ సినిమాలో వచ్చేదంతా ఉట్టి భూటకం అని కార్డు వేస్తారు కదా! అలా వేయండి అని శింబు చెబుతుంటారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అయితే అదరగొడతారని చెబుతారు.ఆ తర్వాత కోర్టులో వాయిదాకు సమయం కావడంతో వెళతారు. ముగ్గురు మనుషుల్ని అత్యంత కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయన ముద్దాయి. అయితే తాను ఎవరినీ చంపలేదని, తనపై అన్యాయంగా కేసు బనాయించారని న్యాయమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తారు శింబు. ప్రోమోలో రెండు భిన్నమైన గెటప్పుల్లో ఆయన కనిపించారు. కోర్టు సన్నివేశాల్లో కాస్త నెరిసిన గడ్డంతో, ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో యువకుడిగా ఉన్నారు. ఆ కేసు ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. ధనుష్ హీరోగా వెట్రిమారన్ దర్శకత్వం వహించిన 'వడచెన్నై' విమర్శకులతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. 'వడ చెన్నై' ప్రపంచంలో ఎవరికీ చెప్పని కథ అంటూ ప్రోమో చివర్లో వేశారు. సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.వి క్రియేషన్స్ అధినేత కలైపులి ఎస్ థాను. ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నారు.'

## మిస్టికల్ థ్రిల్లర్'శంబాల'థియేట్రికల్‌రిలీజ్ డేట్‌అనౌన్స్‌మెంట్..

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల': ఎ మిస్టికల్ వరల్డ్. ఇప్పటికే 'శంబాల' మీద ఉన్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ వీడియో, టీజర్‌తో సహా ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తో‘శంబాల్లపై ట్రేడ్ సర్కిళ్లలో భారీ డిమాండ్ నెలకొంది. ఆడియెన్స్‌లోనూ ఈ చిత్రంపై మంచి పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా‘శంబాల్ల నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఆది కనిపించిన తీరు, పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఆకాశన్నంటే హైప్ క్రియేట్ అయింది. ఈ అంచనాలు శంబాల మార్కెట్ విలువను మరింతగా పెంచేస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజశేఖర్ అన్న భిమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, రాజీలేని నిర్మాణంతో సినిమాను ఎంతో క్వాలిటీతో రూపొందిస్తు న్నారు. విజువల్ వండర్‌గా ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి.



## 'రామ్‌గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసు నమోదు



రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు హిందూ దేవుళ్లు, ఆర్మీని కించపరిచారని ఆరోపణఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు న్యాయవాది మేడా శ్రీనివాస్ ఫిర్యాదుతో చర్యలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఫిర్యాదులో ఆరోపణవివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది. వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## 'కరావళి'తో ఆకట్టుకున్న దర్శకుడు



ఒకప్పుడు నవలల్ని సినిమాగా తెరపైకి తీసుకు వస్తుండేవారు. కానీఇప్పుడు వాటి సంఖ్య తగ్గిపోయింది. కానీ ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తేజస్వి ప్రసిద్ధ నవల జుగారి క్రాస్‌ను సినిమాగా రూపొందిస్తున్నారు.' కరావళి' తోఅందరినీ ఆకటు కోనున్న దర్శకుడు గురుదత్త గనిగ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశారు. 'కరావళి' టైటిల్, టీజర్ అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందేకరావళిలో రాజ్ బి. శెట్టి ప్రముఖ పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ విడుదలకు ముందు గురుదత్త గనికి, రాజ్ బి.శెట్టి కాంబోలో మరో చిత్రం ప్రారంభమైంది.ఇక జుగారి క్రాస్‌కు సంబంధించిన ప్రకటన కోసం రిలీజ్ చేసిన టైటిల్ ప్రోమో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, గూస్ బంప్స్ తెప్పించే బీజీఎంతో టైటిల్ ప్రోమో దుమ్ములేపేసింది. ఇక ఇందులో చూపించిన పుర్రెలు, పారే రక్తం, మారణాయుధాలు చూస్తుంటే భారీ యాక్షన్ చిత్రంగా రానున్నట్టు కనిపిస్తోంది. రాజ్ బి. శెట్ తన పాత్రల ఎంపిక విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటున్నారో అందరికీ తెలిసిందే. ఎల్లప్పుడూ ప్రత్యేకమైన, అసాధారణమైన పాత్రలను చేస్తూ విజయాన్ని అందుకుంటున్నారు. చివరగా 'సు ఫ్రమ్ సో'లో గురూజీగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే 'కరావళి'లో మరో అద్భుతమైన పాత్రతో మెప్పించబోతోన్నారు. ఈ మూవీ విడుదల కాకముందే ఈ దర్శకుడు, రాజ్ బి. శెట్టి కలిసి ఇప్పుడు 'జుగారి క్రాస్' అనే శక్తివంతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.రాజ్ బి.శెట్టి, గురుదత్త గనిగ మధ్య ఇలానే ముమ్ముందు మరిన్ని చిత్రాలు వస్తాయని, వారిద్దరి మధ్య సహకారం ఇలానే కొనసాగుతుందని టీం చెబుతోంది. టైటిల్ ప్రోమో ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. 'కరావళి' చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం గురుదత్త ఇప్పుడు 'జుగారి క్రాస్' కోసం సిద్ధమవుతూనే 'కరావళి' పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు. దర్శకత్వంతో పాటు గురుదత్త గనిగ గురుదత్త గనిగ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




## దీపావళికి ఓటీటీకి వచ్చిన..40 సినిమాలు,సిరీస్‌లు

దీపావళి పండుగ సందర్భంగా టాలీవుడ్ లో సినీ సందడి మొదలైంది. ఈసారి ఫెస్టివల్ సీజన్ ని క్యాష్ చేసుకోడానికి 4 సినిమాలు వచ్చాయి. 'మిత్ర మండలి', 'తెలుసు కదా', 'డ్యూడ్', 'రీర్యాంప్' వంటి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఓవైపు థియేటర్లలో కొత్త సినిమాలు నడుస్తుంటే, మరోవైపు ఓటీటీలో సరికొత్త కంటెంట్ స్ట్రీమింగ్ కు రెడీ అయింది. ఈ వీకెండ్‌లో బ్లాక్ బస్టర్ సినిమాలు, ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీసులు ఓటీటీ ప్రియులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాయి. బెల్లంకొండ కిష్కింధపురి..బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా‘కిష్కింధపుర్తి. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి వచ్చేసింది. ప్రస్తుతం జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మంచు వారి దక్ష.. మంచు లక్ష్మి ప్రసన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'దక్ష'. ఇందులో మంచు మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. వంశీ కృష్ణ మల్లా దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. ఇటీవలే థియేటర్‌లోకి వచ్చిన ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దగ్గుబాటి వారి ఆనందలహరి. సురేష్ ప్రొడక్షన్స్ మినీ సమర్పణలో రూపొందిన రొమాంటిక్ కామెడీ సిరీస్‘ఆనందలహరి. ఇందులో అభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబికా టుటిక ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి వనపల్లి దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. దీపావళి కానుకగా తెలుగు ఓటీటీ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# ఆరు పదుల వయసులో..



ఆరు పదుల వయసు..అయినా క్రీడలపై తగ్గని మక్కువ. వివిధ స్థాయిల్లో 300కి పైగా పతకాలు! తాజాగా భూటాన్‌లో సౌత్ ఏషియన్ ఫెడరేషన్ ఫర్ ఆల్ స్పోర్ట్స్ (ఎస్‌ఎఫ్‌ఎస్) నిర్వహించిన పోటీల్లో రెండు స్వర్ణాలు, ఒక రజతం! ఇదీ విశాఖకు చెందిన బొడ్డు విజయలక్ష్మి స్ఫూర్తిగాథ!

ఎంకామ్ పూర్తి చేసి... ఈపీడీసీఎల్(తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ)లో జూనియర్ అసిస్టెంట్‌గా చేరాను. 2021లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశా. ఈపీడీసీఎల్ సర్కిల్ నిర్వహిస్తున్న ఓపెన్ టోర్నమెంట్స్‌లో పాల్గొని లాంగ్‌జంప్, రన్నింగ్, టెన్నికాయిట్, షటిల్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లో బహుమతులు గెలిచాను. ఇవన్నీ ఎలా సాధ్యమంటే... మావారు యమునాచార్యులు ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు. ఆయన తోడ్పాటుతో వివిధ క్రీడల్ని నేర్చుకునే దాన్ని. ఆయనా పోటీలకు వెళ్లారు. అబ్బాయి శ్రీహర్ష నేషనల్ బాక్సర్. ముగ్గురం ఉదయాన్నే మైదానాలకు వెళ్లి ప్రాక్టీసు చేస్తాం. ఇల్లంతా మేం గెల్చుకున్న బహుమతులతో నిండి పోయింది. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో 300కి పైగా బహుమతులు అందుకున్నారు. 2024లో ఉడుపిలో నిర్వహించిన సౌత్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో 100మీ. పరుగులో మూడోస్థానంలో నిలిచా. గత సెప్టెంబర్‌లో ఎస్‌ఏఎఫ్ గేమ్స్‌ను నేపాల్ పోఖ్రాలో నిర్వహించగా 60, 100 మీటర్ల పరుగులో స్వర్ణాలు, పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం, డిస్కస్ త్రోలో రజతం సాధించాను. విశాఖలో నిర్వహించిన వెటరన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లోనూ లాంగ్‌జంప్, డిస్కస్‌త్రోల్లో స్వర్ణాలు సాధించాను. ఏపి ప్రభుత్వం ఈ ఏడాది నిర్వహించిన డెడ్‌లిఫ్ట్ ఛాంపియన్‌షిప్‌లోనూ రెండు బంగారు పతకాలొచ్చాయి. ఈనెల 8-11 మధ్య భూటాన్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో 100మీ. పరుగులో స్వర్ణం. 200మీ. పరుగులో రజతంతోపాటు డిస్కస్ త్రోలో స్వర్ణం సాధించా.

ఆ నిర్లక్ష్యం చేయొద్దు..

మనవాళ్లు ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్తారు కానీ, వెంట భార్యను తీసుకెళ్లరు. ఇది ఆమె ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసినట్లే. టీషర్టు, ప్యాంటు వేసుకుంటే ఎవరేం అనుకుంటారోననే బిడియం ఇంకా కొంతమంది మహిళల్లో ఉంది. ఆరోగ్యంకంటే ఇతరుల మాటలు ఎక్కువ కావు. మీకు అనువైన దుస్తుల్లో వాకింగ్‌కు వెళ్లండి. సెల్‌ఫోన్లు, టీవీలకు అతుక్కుపోవడం వల్ల... అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తే ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం రాదు. రోజూ ఉదయం క్రమం తప్పకుండా ప్రాక్టీసుకు వెళ్తా. పోటీలు ఉంటే సాయంత్రం అదనపు సమయం కేటాయిస్తా! అదే నా విజయ రహస్యం! కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ ముందుంటా. □

# కైవల్యమిచ్చే కార్తిక మాసం

**శివకేశవులిరువురికీ ప్రీతికరమ్మైన సేవలనందించి, అనుగ్రహం పొందడానికి అనుకూలమైన మాసం కార్తిక మాసం. మాసం పూర్తిగా భగవద్ కైంకర్యానికే ప్రాధాన్యమిచ్చే సంప్రదాయం అనుసరించే పరంపరభారతీయులది. కేవలం జలం మాత్రమైనా అభిషేకించి శివపార్వతుల నుండి వరాలను సులభంగా పొందవచ్చని, అభిషేకప్రియునికి మాసవ్రతం ఆచరిస్తారు. అయితే కేశవుని కూడా ఈ కార్తికంలో ఆరాధిస్తే అనంతపుణ్యఫలం అంటారు.**



కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు, సత్య యుగంతో సమానమైన యుగమేదీ లేదు, వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు, గంగానది వంటి పవిత్రమైన నది మరొకటి లేదు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆనక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. ప్రతిఏటా దీపావళి వెళ్లిన మర్నాటి నుంచి కార్తీక మాసం ప్రారంభం అవుతుంది. వెన్నెల శోభలతో అలరారే శరత్ ఋతువులో వచ్చే రెండవ నెల కార్తీకమాసము. పూర్వం నైమిశారణ్య ఆశ్రమములో శౌనకాది మహామునులకు సూతమహాముని కార్తీకమాస వ్రతము వైభవమును వివరించినట్లు మనకు పురాణాల ద్వారా తెలుస్తోంది. కార్తీకమాసము మానవులకు ఇహమును ఈతిబాధలు తొలగించి పరమును మోక్షము కలిగించునని తెలియచేస్తాడు.

ఈ మాసంలో శుద్ధ విదియ నాడు సోదరి చేతివంట భగనీ హస్తభోజనము చేసి యధాశక్తి వారికి కానుకలు సమర్పించుటంతో పాటు, సమీప వనంలో బంధువులు, స్నేహితులతో కలిసి ఉసిరిచెట్టును పూజించి, సాత్విక ఆహారంతో వనభోజనాలు చేస్తూ వుండటం మంచిది. అందువల్ల మన జీవన గమనంలో మంచి ఆహ్లాదంతో పాటు అన్నదాన ఫలితం, సమాజములో సఖ్యత సమకూరుతుంది. శ్రీ మహావిష్ణువు పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపైన ఆషాడ శుద్ధ ఏకాదశినాడు తన యోగ నిద్రను ప్రారంభించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశినాడు కనులు తెరచి యోగ నిద్ర నుండి మేల్కొనటం జరుగుతుంది. అందుకే కార్తీక శుద్ధ ఏకాదశిని ఉత్థాన ఏకాదశి అని వ్యవహారిస్తారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనది.

ఈ రోజున విష్ణువునకు ప్రీతికరమైన విష్ణుసహస్రనామ పారాయణము, గోవింద నామ సంకీర్తన చేయాలి. ఈ మాస శుద్ధ ద్వాదశి ద్వాదశినాడు శ్రీ మహాలక్ష్మీ సమేతుడైన శ్రీ మహావిష్ణువు తులసీ ధాత్రివనంలో ఉంటాడని చెప్తారు. ఈ ద్వాదశిని క్షీ రాబ్ధి ద్వాదశి అంటారు అంటే, పూర్వం కృతయుగంలో దేవదానవులు పాలసముద్ర మధనం చేసిన రోజు. కనుక దీనికి క్షీరాబ్ధి ద్వాదశి అను పేరు వచ్చింది. పాల సముద్రాన్ని చిలికారు కనుక చిల్కు ద్వాదశి అని కూడా అంటారు. విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. నిత్యము క్షీ రసముద్రములో శయనించే శ్రీమహావిష్ణువు ఈ రోజు దేవతలతో కలసి బృందావనమునకు వస్తారు. ఈ రోజు విష్ణువును పూజించినవారి మహాపాతకములన్నియు నశించి పోతాయి. బృందావన సన్నిదియందు దీపదాన విశేషము చెప్పనలవి కానిది. ఈ మాసములో మధ్యర్కోజెన పౌర్ణమి అత్యంత శుభప్రద మైనది. కార్తీక పూర్ణిమ నాడు శంకరుడు త్రిపురాసురుణ్ణి వధించిన రోజు. అందువలన ఈరోజును త్రిపుర పూర్ణిమ అనికూడా పిలుస్తారు. కార్తీకమాసం నెలరోజులు చేసే పూజలన్నింటి కంటే కార్తీకపౌర్ణమి నాడు చేసే పూజకు ఫలితము అధికముగా వుంటుంది. కార్తీక పౌర్ణమి నాడు చేసే పౌర్ణమి అరుదైన పర్వదినంగా "ఎర్కొని"వచ్చును.

ఈరోజు శివాలయంలో ఈశ్వరునికి నవరసాలతో, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషే కాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. తదనంతరం లక్షపత్రి పూజు, లక్ష కుంకుమార్చలను నిర్వహిస్తారు. ధాత్రీపూజను కూడా చేస్తారు. తులసి మొక్కకి, ఉసిరి చెట్టుకి వివాహం చేసినట్లయితే లక్ష్మీనారాయణుల ఆశీర్వచనం లభిస్తుంది. ఉసిరి చెట్టు లభ్యం కాకపోతే కనీసం ఉసిరి కొమ్మ్కనెనా తులసి కోటలో వుంచి పూజిస్తే మంచిది. కార్తీక శుద్ధ పౌర్ణమి సాయంత్రము సంధ్యా సమయంలో శివాలయంలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఎండు గడ్డితో తాడును తయారుచేసి ఆలయం ముంగిట తోరణంగా అమర్చి దానిని ఆవునేతి దీపంతో వెలిగి స్తారు. పార్వతీపరమేశ్వరులను పల్లకీలోనుంచి ఈ తోరణం నుండి మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ పల్లకీని అనుసరించి భక్తులందరూ ముక్తకంఠంతో శివనామ జపం చేస్తూ ప్రదక్షి ణలు చేస్తారు. అనేక జన్మలనుండి



చేసిన పాపాలన్నీ పటాపంచలయి, ఆనందము కలుగుతుందని శాస్త్రవచనం. ఈ పౌర్ణమి రోజు అరుణాచల క్షేత్రములో అఖండ జ్యోతి వెలిగిస్తారు. ప్రాముఖ్యత గలిగిన ఈ జ్యోతి దర్శనానికి అనేక రాష్ట్రాలనుండి భక్తులు వస్తారు. ఈ మాసవారాలలో సోమవారానికి ప్రత్యేకత ఉంది. సోమవారానికి చంద్రుడు అధిపతి. దేవతలలో ప్రథముడైన అగ్ని నక్షత్రాలలో మొదటిదైన కృత్తికను అధిపతిగా ఉండటం, చంద్రుడు పూర్ణుడై ఈ నక్షత్రం మీద ఉండటం వల్ల మాసంలోని సోమవారాలకు విశిష్టత కలిగింది. చంద్రుని వారమైన ఈ సోమవారం శివునికి ఎంతో ప్రీతికరమైనది. శైవభక్తులు ఈ మాసంలో ముఖ్యంగా సోమవారాలలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో శివుణ్ణి ఆరాధిస్తారు. ఈ సోమవార వ్రతవిధి ఆరు రకాలుగు ఉంటుంది. అవి – ఉపవాసము, ఏకభుక్తము, నక్తము, అయాచితము, స్నానము, తిలదానము. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కాబట్టి ఈ మాసంలో చేసే పూజలు వారిరువురి అనుగ్రహం కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. ఏక భుక్తము లేక కొన్ని విశేష దినములలో ఉపవాసములు, నిత్యము తులసి దగ్గర దీప ప్రజ్వలన, యధాశక్తి దాన ధర్మములు, దీప దానము మున్నగునవి అత్యంత శుభప్రద ములు. ఈ మాసం వివిధ వ్రతాలకు శుభప్రదమైంది. ఈ నెల రోజులు హరిహరులకు విశేషార్చనలు చేస్తూ 'కార్తీకనత్తాళ్' అనుసరించి తరిస్తారు. "హరిః ఓం నమస్తే అస్తు భగవన్విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాలాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః అనే రుద్ర నమకం మంత్రభాగం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. శివాలయములు, జ్యోతిర్లింగ క్షేత్రములు భక్తులతో నిండిపోతాయి. కార్తీక పురాణ పఠనము ఎంతో ప్రసిద్ధి చెందినది. రోజుకొక్క అధ్యాయము పఠించి, దానిలోని ఆంతర్యమును గ్రహించి, ఆచరించినవారి జన్మ ధన్యతచెందుతుంది. ఈ పురాణ పఠనములో మనకు ఎన్నో విలువైన విషయాలు తెలుస్తాయి. దీపదాన మహాత్యము, దీపప్రజ్వల విధివిధానములు, వనభోజన ప్రాశస్త్యము, అర్చన విధివిధానములు, ఎందరో భక్తుల జీవిత గాథలు, నదీస్నాన విశేషములు మున్నగునవి మానవులకు మార్గనిర్దేశము చేస్తాయి. అత్యంత ఫలప్రదమైన ఈ కార్తీక మాసమును భక్తి శ్రద్ధలతో ఆచరించి మన సంప్రదాయ విధివిధానాలను ముందు తరాలకు పదిలపరచి లోకక్షేమానికి కృషిచేద్దాం. మన హిందూ పండుగలలో, ఉత్సవాలలో ఆధ్యాత్మిక తత్వంతో పాటు లోక కల్యాణము, ప్రకృతి పరిరక్షణ వంటి విజ్ఞాన విషయాలు కూడా దాగివుంటాయి. సర్వేజనా: సుఖినోభవన్తు.

**- డా. దేవులపల్లి పద్మజ**

# బుజ్జాయి భద్రం మరి !



**పసిపిల్లలు పాకడం మొదలు పెట్టగానే... ఉప్పొంగిపోతాం. బుడిబుడి అడుగులు వేస్తుంటే చూసి మురిసిపోతాం. కానీ, వాళ్లను కనిపెట్టుకోవడంలోనూ, ఇంటిని జాగ్రత్తగా ఉంచుకోవడంలోనూ కాస్త ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు పొంచి ఉంటాయి. అలాకాకుండా ప్రతి ఇంటినీ బేబీ ప్రూఫ్ చేసుకోవాల్సిందే. అదెలాగంటే...**

♦ ముఖ్యంగా పిల్లలకు అందే ఎత్తులో ఉండే ప్రతి స్విచ్చ్‌బోర్డుకీ కవర్ వేసేయాల్సిందే. తీగలు, వైర్లు, ఛార్జర్లు, స్టాండింగ్ ల్యాంపులు, హీటర్ల స్థానాలు వారికి అందుబాటులో ఉంచకండి.

♦ .టేబుల్, కుర్చీల మూలలు కాస్త మొనదేలి ఉంటాయి. అవి ఏమాత్రం గుచ్చుకున్నా ఏడుస్తారు. వీటికి కార్నర్ గార్డ్స్ అమర్చండి. అలానే బరువైన వస్తువులు, అలంకార వస్తువులు పై భాగంలో పెట్టకండి. అవి కిందపడితే ప్రమాదం. అల్మారాలు, డ్రాయర్లకు లాక్స్ వేయడం మరవొద్దు. ♦ పిల్లలు పాకుతున్నప్పుడైనా, తప్పటడుగులు వేస్తున్నప్పుడైనా తరచూ దెబ్బలు తగిలించుకుంటూ ఉంటారు. వారెక్కువగా ఆడే గదిలో ఫోమ్ మ్యాట్లను వేస్తే సరి. నేలపై పడిన గాయాలు కావు. ♦. ఇక, వంట గదిలో ఉన్న అమ్మదగ్గరకు వెళ్లామని ప్రయత్నం చేయని పిల్లలు ఉండరు. ఇలాంటివారికి సిలిండర్, కత్తులు, గాజువస్తువులు, మసాలా సీసాలు అందకుండా పై అరలో పెట్టండి. స్టవ్‌పై వంట పాత్రల హ్యాండిల్స్ కూడా వెనకకు తిప్పి పెట్టడం మేలు.


♦.బాత్రూంలో తడి లేకుండా చూసుకోండి. టాయ్లెట్ సీట్లు సేఫ్టీలాక్స్ పెట్టాలి. బకెట్లు, టబ్‌లలో నీళ్లు ఉంచొద్దు. సబ్బులు, ఫినైల్ వంటివి పిల్లలు సులువుగా తీయగలిగే చోట ఉంచరాదు.

6. మెట్లకు సేఫ్టీగేట్స్ ఏర్పాటు చేయడంతో పాటు తలుపులు అకస్మాత్తుగా మూసుకుపోకుండా డోర్‌స్టాపర్స్ బిగించాలి. కిటికీలకు గ్రిల్స్ పెట్టండి. □

# పైనాపిల్ రైస్

**కావలసినవి:** బియ్యం 4 కప్పులు, సోయా సాస్ 3 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి చెంచా చొప్పున, శొంఠి పొడి అర చెంచా, లవంగాలు 6, యాలకులు 2, దాల్చిన చెక్క 2 ముక్క, బిర్యానీ ఆకులు 2, పచ్చిమిర్చి 4, పచ్చి బఠాణీలు కప్పు బీన్స్, టొమాటో, క్యారెట్, బంగాళదుంప ముక్కలు అర కప్పు చొప్పువా అనాస ముక్కలు ఒకటిన్నర కప్పు, జీడిపప్పు అర కప్పు, నిమ్మరసం చెంచా, పుదీన, కొత్తి తరుగు చారెడు చొప్పున, అల్లం అంగుళం సైజు ముక్క, నెయ్యి 3 చెంచాలు, ఉప్పు తగినం

**తయారీ:** కూరగాయలు కడిగి ముక్కలుగా కోసుకోవాలి. కుక్కర్లో నెయ్యి వేసి.. యాలకులు, లవంగాలు, జీలకర్ర, ధనియాలు, పసుపు, మిరియాల పొడి, శొంఠి పొడి, అల్లం మిర్చి ముద్ద, బిర్యానీ ఆకులు, జీడి పప్పు, పుదీనా, బఠాణీలు, కూరగాయల ముక్కలు, అనాస ముక్కలు.. ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. 8 కప్పుల నీళ్లు, కడిగిన బియ్యం, ఉప్పు వేసి మూత పెట్టా మూడు విజిల్స్ వచ్చిన తర్వాత దించేసి.. నిమ్మరసం, కొత్తిమీర తరుగు వేస్తే సరిపోతుంది.



# చమ్ చమ్ మీఠా

**కావలసినవి:** చిక్కటి పాలు5 కప్పులు, చమ్ చమ్ మీఠావి ఎల్క్ పౌడర్ అర కప్పు, కొబ్బరి తురుము అర కప్పు, మైదా పిండి పావు కప్పు, పంచదార ఒకటిన్నర కప్పు, నెయ్యి, కుంకుమపువ్వు పాలు, నిమ్మరసం 2 చెంచాలు చొప్పున, పంచదార పొడి టేబుల్ స్పూన్, టూటీ ఫ్రూటీ పావు కప్పు, యాలకుల పొడి అర చెంచా

**తయారీ:** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలను మరిగించి నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను పల్చని వస్త్రంతో వడకట్టాలి. నీళ్లు తీసేసి పక్కనుంచాలి. అరగంట తర్వాత అందులో మైదా పిండి వేసి బాగా కలపాలి. దాన్ని చిన్న ఉండలుగా తీసుకుని కోలగా వచ్చేట్లు ఒత్తుకోవాలి. మరో పాత్రలో పంచదార పాకం పట్టాలి. అందులో యాలకుల పొడి వేసి.. సన్న సెగ మీద ఉంచాలి. అందులో చమ్ చమ్లు వేసి.. మూత పెట్టి పావుగంట ఉడికించాలి. కడాయిలో నెయ్యి, పావు కప్పు పాలు, పాల పొడి వేసి తిప్పాలి. కొంచెం గట్టిగా అయ్యాక కుంకుమపువ్వు పాలు, పంచదార పొడి వేసి కలియ తిప్పుతూ ముద్దల అయ్యాక దించాలి. చల్లగా అయ్యాక చమ్ చమ్లను ఒక్కొక్కటి తీసుకుని, మధ్యలో కోసినట్లు చేసి అందులో ఈ మిశ్రమాన్ని ఉంచి, సమంగా సర్దాలి.. వాటిని కొబ్బరి తురుములో రోల్ చేసి, టూటీ ఫ్రూటీ పలుకులు అద్దితే సరి.. చక్కటి చమ్ చమ్ మీఠా తయార్.



# నిప్పట్టు

**కావలసినవి:** పల్లీలు, శనగపప్పు అర కప్పు చొప్పున, బియ్యప్పిండి 2 కప్పులు, మైదాపిండి అర కప్పు ఉప్మా రవ్వ పావు కప్పు, వేడి నూనె 3 టేబుల్ స్పూన్లు, కారం, ఉప్పు, జీలకర్ర చెంచా చొప్పున, నువ్వులు 2 చెంచాలు, కరివేపాకు 2 రెబ్బలు, ఇంగువ చిటికెడు, నూనె తగినం

**తయారీ:** ముందుగా పల్లీలు, శనగ పప్పులను వేయించి.. చల్లారాక కచ్చాపచ్చా దంచుకోవాలి. ఆ పొడిని ఒక పెద్ద పాత్రలోకి తీసుకుని.. బియ్యప్పిండి, మైదాపిండి, రవ్వ, కొన్ని నీళ్లు, కారం, నువ్వులు, జీలకర్ర, తుంచిన కరివేపాకు, ఇంగువ, ఉప్పు వేసి బాగా కలపాలి. తర్వాత వేడి నూనె వేసి మళ్లీ కలపాలి. మెత్తగా, చేతికి అంటుకోకుండా తయారైన మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని.. పాలిథిన్ పేపరు మీద ఒత్తుకోవాలి. అన్నీ ఒకే మందంలో, సైజులో ఉండేలా చూడాలి. కాగిన తర్వాత.. నూనె నిప్పట్లను రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి.

# దీపావళి పండివంటలు

**మన పండుగలన్నీ ఆహ్లాదాన్ని పంచేవే. ముఖ్యంగా దీపావళి మరీ మరీ ప్రత్యేకమైంది. ఆకాశంలో చుక్కలు.నేల మీద రాలినట్లు.. దీపాలు వెలుగులు చిందిస్తుంటే.. అంతులేని ఆనందానికి సంకేతంగా టపాసుల మోత హోరెత్తిస్తుంది. ఆ సందడికి ఈ వంటల ఘుమాయింపులు తోడైతే.. ఇక చెప్పేదేముంది.. సంతోషాల వెల్లువే !**



# రోజ్‌కోకోనట్ బర్ఫీ



**కావలసినవి:** కొబ్బరి తురుము 3 కప్పులు, పంచదార 2 కప్పులు, పాలు అర కప్పు, పాలపొడి అర కప్పు, రోజ్ సిరప్ పావు కప్పు, నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, డ్రైఫ్రూట్స్ పలుకులు చారెడు 3 నవీకరించబడింది **తయారీ:** కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్ల వేసి బాగా కలపాలి చివర్లో నెయ్యి, యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. కొంచెం అదిమినట్లు చేసి, ఫ్రిజ్లో ఉంచాలి. ఓ అరగం తర్వాత ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ.

# సందేశ్




**కావలసినవి:** చిక్కటి పాలు 2 లీటర్లు, పంచదార పొడి అర కప్పు, నిమ్మరసం 2 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, టూటీ ఫ్రూటీ పావు కప్పు, బాదం, పిస్తా పలుకులు చారెడు చొప్పున, ఫుడ్ కలర్ నచ్చిన రంగు

**తయారీ:** ముందుగా పాలను మరిగించి, అందులో నిమ్మరసం వేయాలి. విరిగిన పాలను వడకట్టాలి. కొన్ని చల్లటి నీళ్లు పోసి ఇంకోసారి వడకడితే.. పన్నీర్ మరింత మెత్తగా అవడమే కాకుండా.. నిమ్మ వాసన కూడా పోతుంది. అరగంట తర్వాత ఇంకోసారి కలపాలి. లేదంటే బాల్స్ చేయడం కష్టమవుతుంది. అందులో పంచదార పొడి, యాలకుల పొడి, ఫుడ్ కలర్ వేసి.. కడాయిలో కలియ తిప్పుతూ వేయించి, దించాలి. మిశ్రమం చల్లారాక.. చిన్న ఉండలుగా తీసుకుని... సందేశాలు చేసుకోవాలి. పిండిని పైన కొంచెం టూటీ ఫ్రూటీ, బాదం, పిస్తా పలుకులు అద్దితే సరి.. నోరూరించే సందేశాలు సిద్ధం. □

# వెండి నగ కొంటున్నారా?

**బంగారం ఎటూ కొనలేం. కనీసం వెండి నగలైనా కొందాం అనుకునే అమ్మాయిల సంఖ్య పెరుగుతోంది. దొంగల భయానికీ చాలామందికాలేజీలకి ఆఫీసులకీ వెళ్లేవాళ్లు సింపుల్‌గా ఉంటే వెండి నగల్ని ఇష్టపడుతున్నారు. అయితే బంగారానికైతే హాల్ మార్కింగ్ ఉంటుంది. ఆభరణాలకి వాడే 22 క్యారట్ల బంగారాన్ని 91.6 అని విక్రయిస్తారు. మరి వెండి నగలెలా కొనాలి. అది స్వచ్ఛమైనదా కాదా, మార్చుకోవడానికి వీలుంటుందా..?**

ప్రముఖ జ్యువెలరీ షాపులన్నీ బంగారంతోపాటే సంప్రదాయం, ఆధునిక డిజైన్లలో వెండి నగల్ని ప్రవేశపెట్టాయి. అచ్చంగా వెండి నాగల్ని అమ్మేవీ ఉన్నాయి. ఒకప్పుడు బంగారం కొన లేని వాళ్లు వన్నిమ్కి వెళ్లేవారు. కానీ ఆ కొనేదేదో వెండితోకొను క్కుంటే ఎప్పటికీ ఉంటుంది కదా అనుకుంటోంది



తరం. పైగా ముమ్మందు వెండి కూడా సామాన్యులకు అందుబాటులో ఉండదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఈమధ్య వెండి నాగ చిన్నాపెద్దా అందర్నీ ఆకట్టుకుంటోంది. ♦ బంగారం మాదిరిగానే వెండికి బీఐఎస్ 92.5 శాతం హాల్మార్కింగ్ ఉంటుంది. వీటినే స్టెర్లింగ్ సిల్వర్ ఆభరణాలుగా విక్రయిస్తారు. ♦ బంగారంలో 22, 18, 16, 14... క్యారట్లు ఉన్నట్లే వెండి స్వచ్ఛతకు సంబంధించి 80, 83.5, 92.5, 95.8, 99, 99.9 ఉన్నాయి. అయితే 92.5తోనే ఆభరణాలను ఎక్కువగా తయారు చేస్తున్నారు. కాబట్టి హాల్‌మార్కింగ్ లేదా క్రెడిబిలిటీ ఉండి, ♦ సర్టిఫికెట్ ఇచ్చే ఉత్పత్తులనే కొనుగోలు చేయండి. మళ్లీ మార్చుకోవచ్చు. స్టెర్లింగ్ సిల్వర్తో చేసే ఆక్సిడైజ్డ్ నగల్లో నల్లని పూత ఏర్పడేందుకు సల్ఫర్తో చర్య జరుపుతారు. అయితే మార్కెట్లో దొరికే ఆక్సిడైజ్డ్ నగలన్నీ స్వచ్ఛమైనవని చెప్పలేం. ఇత్తడిమీద వెండి పూత పూసో లేదా విభిన్న లోహాల సమ్మేళనంతోనే చేసేవీ ఉంటాయి. కాబట్టి కొనేటప్పుడు జాగ్ర! ♦ వెండి గాల్లోని ఆక్సిజన్‌తో చర్య పొందడంతో త్వరగా నల్లబడుతుంది. దాన్నిబట్టి అది నకిలీ అనుకోవద్దు. వెండి మెరుపును కాపాడుకోవాలంటే తరచూ నిమ్మ టూత్పేస్ట్ లేదా శుభ్రం చేస్తుండాలి. ♦ వెండికి యాంటీ బ్యాక్టీరియల్ గుణం ఉంటుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. అలర్జీలు ఉండవు అందుకే పూర్వం వెండిని ఎక్కువగా ధరించేవారు. మధ్యలో తగ్గినా ఇప్పుడు అచ్చంబంగారంలో మాదిరే అన్ని రకాల రాళ్లనీ పొదిగి చేస్తున్నారు. దాంతో ఒక్కసారి పట్టీలు, మెట్టెలతోనే సవ్వడి చేసిన వెండి ఇప్పుడు మరెంతో అందంగా మెరుస్తోంది. □

# మొలకెత్తిన ఆలూ తింటున్నారా?

బంగాళా దుంపలు తెచ్చి ఎక్కువ రోజులు వదిలేస్తే.. ఒక్కోసారి మొలకలు వచ్చేస్తుంటాయి. నిజానికి ఇలాంటి వాటిని తినడం మంచిది కాదంట, ఎందుకో మొలకెత్తిన బంగాళదుంపలో 'సోలనిన్' అనే రసాయన పదార్థం ఉంటుంది. ఎక్కువగా ఆకుపచ్చగా మారిన ఆలూలో కనిపిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. కాబట్టి దెబ్బలు తగిలి ఆకుపచ్చగా మారిన ఆలూని తినకపోవడం మంచిది. కొంతమంది దుంపలను.. చెక్కు పలచగానే ఉంది కదా అని తీయకుండా వండుకు టారు. ముందు చెక్కుతీసి నీళ్లలో ఉప్పు వేసి శుభ్రంగా కడిగాకనే వండాలి. వండిన తర్వాత చేదుగా అనిపించిన ఆలూ తినకపోవడం మంచిది. మొలకెత్తిన ఆలూని అసలు తినకపోవడం ఉత్తమం. ఇవి ఎక్కువగా మొలకలు రాకుండా ఉండాలంటే పొడిగా ఉన్న ప్రదేశంలో నిల్వ చేసుకోవాలి. □

## ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో..
# సంధుకు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ట్రాప్‌లోజోరావర్ సింగ్ సంధు కాంస్యం గెలుచుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లోని మలకాసా షూటింగ్ రేంజ్‌లో శనివారం తొలి జూనియర్ ప్రపంచ ఛాంపియన్, తొలి సీనియర్ ప్రపంచ టైటిల్‌ను సాధించిన ఈ భారత ఆటగాడు 50 షాట్‌ల ఫైనల్‌లో మొదటి 40 లక్ష్యాలలో 31 లక్ష్యాలను చేధించాడు. గత రెండు రోజులుగా జరిగిన మొదటి నాలుగు రౌండ్ల అర్హతలో 100 లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోయాడు. అతను ఏడవ లక్ష్యాన్ని తప్పిపోయినా మొదటి 22లో 21 సాధించి, 23వ లక్ష్యాన్ని కోల్పోయి ఐదవ, చివరి రౌండ్‌కు 23 పాయింట్లు సాధించాడు. ఐదు రౌండ్లలో మొత్తం 122 (24,25,25,25,23) పాయింట్లు దక్కించుకున్నాడు. జోరావర్ గార్సియా మరియు ఫ్రెంచ్‌కు చెందిన ఆంటోనిన్ డెజర్ట్‌తో త్రీవే షూట్‌ఆఫ్‌లోకి వెళ్లి మొదటగా మిస్ అయ్యాడు. ఆ తర్వాత ఫైనల్‌లో సంధు మొదటగా గోల్ చేయడంలో తప్పిదానికి పాల్పడినా, తన రెండవ లక్ష్యాన్ని చేధించాడు. మొదటి 10లో తొమ్మిది గోల్స్ చేసి ప్రారంభ దశలో ఐదవ స్థానంలో నిలిచాడు. జోసిప్ మొదటి గోల్స్ 12వ గోల్స్‌ను మిస్ చేశాడు, మరియు మూడు రోజుల పాటు గోల్స్ మిస్ కాకుండా ఉన్న ఆంటన్ మొదటి 15 గోల్స్ తర్వాత నాలుగు గోల్స్ చేశాడు. ఈ దశలో వర్షం ప్రారంభం కావడంతో మైదానంలో గోల్స్ మిస్‌అయి జోరావర్ 13 హిట్‌లతో రెండవ స్థానంతో సరిపెట్టాల్సి వచ్చింది. భారత ఆటగాడు తరువాతి 10 హిట్‌లలో వరుసగా మూడు గోల్స్ మిస్ అయ్యాడు, కానీ హింటన్ 25 టార్గెట్‌ల తర్వాత మొదట నిష్క్రమించడంతో అతను బయటపడ్డాడు.



## ఆర్చరీ ప్రపంచకప్
## తొలి మహిళా పతక
# విజేత జ్యోతి
### షాంఘై ప్రపంచ కప్‌లో మధుర ఓటమి

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 ఫైనల్‌లో భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా వెన్నం జ్యోతి సురేఖ నిలిచింది. నాన్జింగ్‌లో శనివారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్‌లో జ్యోతి చరిత్ర సృష్టించి భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా నిలిచింది. గత రెండు ఎడిషన్ల నుండి వరుసగా రెండు క్వార్టర్ ఫైనల్ నిష్క్రమించగా, ఈసారి మహిళల కాంపౌండ్‌వ్యక్తిగత విభాగంలో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 9 సార్లు ప్రపంచ పతక విజేత అయిన ఈమె కాంస్యపతక పోరులో తనప్రతిభను ప్రదర్శించి, గ్రేట్ బ్రిటన్‌కుచెందిన ప్రపంచ నం.2ఎల్లాగిబ్సన్‌ను 150/150 తో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో భారీ వర్షంలో చాలా గాలులతో కూడిన పరిస్థితుల్లో యుఎస్‌ఎ కి చెందిన అలెక్సిస్ రూయిజ్ పై 143-140 తేడాతో జ్యోతి విక్టరీతో ప్రారంభించినా, సెమీఫైనల్లో అధిగమించలేక పోయింది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మెక్సికోకు చెందిన ఆండ్రియా బెకెరాపై 143-145 తేడాతో వెనుకబడింది. అయితే కాంస్య పతక పోటీలో అద్భుతమైన స్కోరును సాధించి ఎల్లా యొక్క 145 పాయింట్లను సులభంగా అధిగమించి తన చారిత్రాత్మక పతకాన్ని నిర్ధారించింది. మరోవైపు షాంఘై ప్రపంచ కప్ ఛాంపియన్ మధుర ధమన్ గోంకర్ క్వార్టర్ ఫైనల్‌లో మెక్సికోకు చెందిన మరియానా బెర్నాల్ చేతిలో ఓడిపోయింది. 25 ఏళ్ల ఆమె ఫైనల్‌లో నెమ్మదిగా ఆరంభించింది, మొదటి తొమ్మిది షాట్‌లలో 83 స్కోరు చేసింది. కానీ ఆమె అరంగేట్రంలోనే బెర్నాల్ చేతిలో 142-145 తేడాతో ఓడిపోయింది.



## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# స్వర్ణ పోరుకు తన్వి
### సెమీస్‌లో చైనా టాప్ సీడ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ మహిళగా నిలిచింది. గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శనివారం జరిగిన వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో 15-11, 15-9 తేడాతో చైనాకు చెందిన లియు సి యాను ఓడించి 16 ఏళ్ల టాప్ సీడ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్ విభాగంలో భారత్‌కు తొలిసారి పతకం ఖాయమైన తన్వి ఇప్పుడు స్వర్ణ పతక పోరులో థాయిలాండ్‌కు చెందిన రెండవ సీడ్ అన్యాపట్ ఫిచిత్‌ప్రీచాసక్‌తో తలపడనుంది. మరో సెమీఫైనల్లో అన్యాపట్ 10-15, 15-11, 15-5 తేడాతో యాటవీమిన్ కెట్కి యెంగ్‌ను ఓడించింది. తొలినుంచే తన్వి పూర్తి నియంత్రణలో కనిపించింది. లియు బ్యాక్‌హ్యాండ్ వైపు నైపుణ్యంతో కూడిన ఫ్లిక్‌లు, పదునైన క్రాస్‌కోర్ట్ పుష్‌లతో దాడి చేసింది. ఆమె ప్రారంభ గేమ్‌లో 7-3 ఆధిక్యాన్ని సంపాదించింది. తన ట్రేడ్‌మార్క్ క్రాస్‌కోర్ట్ స్మాష్‌తో తన్వి మొదటి గేమ్‌ను కేవలం 13 నిమిషాల్లోనే ముగించింది. రెండవ గేమ్‌లో, తన్వి తన పూర్తి అటాకింగ్ రేంజ్‌ను ప్రదర్శించి 12-4 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. క్విక్ డ్రైవ్‌లు మరియు డౌన్‌ది లైన్ స్మాష్‌ల కలయికతో తన ప్రత్యర్థిని కోర్టు అంతటా తిరిగేలా చేసింది. కొద్దిసేపు తప్పిదాలు చేసిన లియుకి కొన్ని పాయింట్లు లభించినా కానీ లియు ఫోర్‌హ్యాండ్ డ్రైవ్ వైడ్‌గా వెళ్లడంతో తన్వి తిరిగి నియంత్రణ సాధించి మ్యాచ్‌ను ముగించింది.

# ఆసిస్‌తో నేడే తొలివన్డే
## భారత్ ప్లేయింగ్ ఎలెవన్ ఫైనల్
### రోహిత్, కోహ్లీ ఎంట్రీ.. కొందరు బెంచ్‌కే పరిమితం



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఈ నెల 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. గిల్ కెప్టెన్సీలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే వీలుంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేయనున్నారు. గాయం కారణంగా హార్దిక్ పాండ్యా జట్టుకు దూరంగా ఉండగా, రవీంద్ర జడేజాను జట్టు నుంచి తొలగించారు. దీంతో ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ ఆరో స్థానంలో ఆడవచ్చు.

అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు. అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్‌టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు. స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి రానున్నారు. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు, కాబట్టి పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.




# రంజీ ట్రోఫీలో ఆంధ్రపై ఉత్తరప్రదేశ్‌దే పైచేయి

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీలో భాగంగా ఎలైట్ గ్రూప్ ఎలో ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌దే (యుపి) పై చేయి అయింది. కాన్పూర్ వేదికగా శనివారం టాస్ గెలిచిన ఆంధ్ర తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్, వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ (142), వన్‌డౌన్ బ్యాటర్ రషీద్ (136) భారీ శతకాలతో సత్తా చాటారు. ఈ క్రమంలో ఆంధ్ర జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 143 ఓవర్లలో 470 పరుగులకు ఆలౌట్ అయింది. యుపి బౌలర్లలో విప్రజ్ నిగమ్ 4 వికెట్లు, అకీబ్ ఖాన్ 2, శివం మావి, వివం శర్మ, కెప్టెన్ కరణ్ శర్మ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం తొలి న్నింగ్స్ మొదలుపెట్టిన యుపి శుభారంభమే అందుకుంది. ఓపెనర్లలో అభిషేక్ గోస్వామి (24) నిరాశపరచగా, మాధవ్ కౌశిక్ (54), వన్‌డౌన్ బ్యాటర్ అర్యన్ జుయాల్ (66) అర్ధ శతకాలతో రాణించారు.

అయితే కెప్టెన్ కరణ్ శర్మ (2) విఫలం కాగా, లోయర్ ఆర్డర్‌లో ప్రియమ్ గార్గ్ (18), ఆరాధ్య యాదవ్ (17) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఇలాంటి దశలో ఐద నంబర్ బ్యాటర్ రింకూ సింగ్ పట్టుదలగా క్రీజులో నిలబడ్డాడు. మొత్తంగా 273 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 165 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. అతడికి తోడుగా విప్రజ్ నిగమ్ 42, శివం శర్మ 38, శివం మావి 20 (నాటౌట్) రాణించారు.

ఫలితంగా 169 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి యుపి 471 పరుగుల సాధించింది. శనివారం ఆఖరిరోజు ఆటకావడంతో ఫలితం తేలకుండానే మ్యాచ్ ముగిసిపోయింది. అయితే తొలిఇన్నింగ్స్‌లో ఆంధ్రకంటే ఒక్కపరుగు ఆధిక్యం సంపాదించిన ఉత్తరప్రదేశ్ 3 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. మరోవైపు ఆంధ్రకు ఒక పాయింట్ దక్కింది.

# బంగారం,వెండి ధరలకు కళ్లెం
## ధన్‌తేరాస్‌రోజు పసిడిప్రియులకు ఊరట




**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా కళ్లెం పడింది. శనివారం బులియన్ మార్కెట్లో పసిడి, వెండి రేట్లు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా ఇటీవల రికార్డులు సృష్టిస్తూ సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరిన వెండి ధర, అనూహ్యంగా ఒక్కరోజే కిలోపై ఏకంగా రూ. 13,000 తగ్గడం గమనార్హం. ఈ పరిణామంతో పండగ సీజన్‌లో కొనుగోళ్లు చేయాలనుకుంటున్న వారికి పెద్ద ఊరట లభించింది. హైదరాబాద్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఇలాఉన్నాయి. హైదరాబాద్ మార్కెట్లో శనివారం నాటి ధరలను పరిశీలిస్తే, కిలో వెండి ధర రూ. 13,000 పతనమై రూ. 1,90,000 వద్ద స్థిరపడింది. శుక్రవారం ఈ ధర రూ. 2,03,000గా ఉంది. ఇక, బంగారం ధరలు కూడా వెండి బాటలోనే నడిచాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములపై రూ. 1,910 తగ్గి రూ. 1,30,860కి చేరింది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం తులంపై రూ.1,750తగ్గి రూ. 1,19,950కి దిగొచ్చింది. ఈ ఆకస్మిక ధరల పతనానికి అంతర్జాతీయ పరిణామాలు, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. చైనాపై విధించిన దిగుమతి సుంకాలు తాత్కాలికమేనని, త్వరలో ఆ దేశ అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో చర్చించి ఒక గొప్ప ఒప్పందం కుదుర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయి, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండిపై డిమాండ్ తగ్గింది. పెద్ద ఎత్తున అమ్మకాలు జరపడంతో మార్కెట్లో ఒక్కసారిగా సప్లై పెరిగి ధరలు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లో కూడా స్పాట్ గోల్డ్ ఔన్సుపై 100 డాలర్లకు పైగా తగ్గగా, వెండి ధర దాదాపు 3 డాలర్ల వరకు పతనమైంది. రానున్న రోజుల్లో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు ధంతేరస్‌ను ధనలక్ష్మి ఆరా ధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూ జించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుం దన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొను గోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు తగ్గడంతో ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. మరోవైపు మార్కెట్లో బంగారం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.

# క్షేత్రస్థాయికి జిఎస్టీ కుదింపు ప్రయోజనాలు
## కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పియూష్ గోయల్, అశ్విని వైష్ణవ్‌లు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** జిఎస్టీ హేతుబద్ధీకరణ ఫలితాలు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయికి వెళ్లాయని, అన్నివర్గాలకు అందుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జిఎస్టీ రేట్‌కట్‌వల్ల ఇపుడు సామాన్య మధ్యతరగతి ప్రజలకే కాదని, అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్‌లతో కలిసి మీడియామీట్‌లో మాట్లాడిన సీతా రామన్ ప్రభుత్వం మొత్తం 54కీలక వస్తువులను మరింత నిశితంగాపరిశీలిస్తోందని, ఈపన్న ప్రయోజనాలు వినియోగదారునికి చేరుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క వస్తు వును తాను స్వయంగా పరిశీలించానని, ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ భాగం అయిందని, అందు వల్లనే రేట్‌కట్‌ప్రయోజనాలు వారికి చేర్చాలన్నదే మా లక్ష్యమని ఆమె అన్నారు. హైఎండ్ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ అనూహ్యంగా ప్రయోజనాలిచ్చిందన్నారు. వినియోగారులకు తక్కువధరలకే అందాయని అన్నారు. తాజా జిఎస్టీ తగ్గింపులు 12నుంచి ఐదుశాతం, 28 నుంచి 18శాతానికి మార్చడంవల్ల 90శాతం వస్తువు లన్నీ ఈ కేటగిరీలకిందకే వచ్చాయ న్నారు. స్వాతంత్ర్యం జరిగిన తర్వాత జరిగిన అతిపెద్ద పన్నుల సంస్కరణ జిఎస్టీ హేతు బద్ధీకరణ అని వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ అన్నారు. ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్‌మాట్లా డుతూ 20నుంచి 25శాతంఅధిక విక్రయాలు జరిగా యని, మొబైళ్లు, ఎయిర్‌కండిషనర్లు, వాషింగ్ మెషిన్లు, సెట్ టాప్‌బాక్సులు అత్యధికంగా అమ్ముడయ్యాయన్నారు. దేశంలో రెండో సెమి కండక్టర్ ప్లాంట్ గతవారం నుంచే పనిచేస్తోందని, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం రెండంకెల వృద్ధిని సాధిస్తోందన్నారు.

## బ్యాంకు కస్టమర్లకు హాలీడే బ్రేక్..

**ముంబయి, అక్టోబరు 18:** దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 18 నుండి అక్టోబర్ 23 వరకు బ్యాంకులకు వరుస సెలవులు ఉంటాయి. ఈ సెలవులు ప్రాంతాన్ని బట్టి వ . దీపావళి పండుగ మొదటి రోజున ధంతేరస్ సందర్భంగా గౌహతి వంటి నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అయితే ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్ వంటి ఇతర ప్రధాన నగరాలలో బ్యాంకులు తెరిచే ఉంటాయి. ఆదివారం సహజంగానే బ్యాంకులకు సెలవు. సోమవారం 20వ తేదీ దీపావళి, లక్ష్మీ పూజ దీపావళి పం డుగ యొక్క ప్రధాన రోజు సందర్భంగా దేశంలోని అత్యధిక నగరాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, జైపూర్, అగర్తల, పాట్నా, రాయ్‌పూర్, రాంచీ, తిరువనంతపురం వంటి నగరాల్లో బ్యాంకులు క్లోజ్ ఉంటాయి. కేవలం బేలాపూర్, భువనేశ్వర్, ఇంఫాల్, జమ్మూ, ముంబై, నాగ్‌పూర్, శ్రీనగర్ వంటి కొన్ని నగరాల్లో మాత్రమే బ్యాంకులు తెరిచిఉంటాయి. మంగళవారం21వ తేదీ అమావాస్య, దీపావళి రెండోరోజు. ఈ రోజున ముంబై, నాగ్‌పూర్, భోపాల్, భువనేశ్వర్, గ్యాంగ్‌టక్, ఇంఫాల్, జమ్మూ, శ్రీనగర్, బేలాపూర్ వంటి నగరాల్లో బ్యాంకులకు సెలవు. అయితే ఈ రోజు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, జైపూర్,విజయవాడ, మిగిలిన అనేక నగరాల్లో బ్యాంకులు తెరిచే ఉంటాయి. బుధవారం22న గోవర్ధన పూజ/అన్నకూట్, ఈ రోజు గోవర్ధన పూజ,గుజరాతీ నూతన సంవత్సరం. ప్రధానంగా అహ్మదాబాద్, ముంబై, నాగ్‌పూర్, జైపూర్, లక్నో, కాన్పూర్, డెహ్రాడూన్, బేలాపూర్ వంటి నగరాలలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. మిగిలిన నగరాల్లో బ్యాంకులు సాధారణంగా తెరుచుకుంటాయి. గురువారం 23వ తేదీ భాయ్ దూజ్‌సోదర సోదరీమణుల బంధాన్ని జరుపుకునే భాయ్ దూజ్ పండుగ సందర్భంగా అహ్మదాబాద్, కోల్‌కతా, ఇంఫాల్, లక్నో,కాన్పూర్, సిమ్లా వంటి నగరాలలో బ్యాంకులు క్లోజ్ చేసిఉంటాయి. ఆర్బీఐ జాబితా ప్రకారం మిగిలిననగరాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి. బ్యాంకు సెలవురోజులలో కూడా నెట్ మొబైల్,ఎటిఎం సేవల అందుబాటులో ఉంటాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.